అక్టోబరు 2026
రు.20/-

# మైత్రేయం

సంకల్ప బలం

సామాజిక విలువల మాసపత్రిక

## Entering 16th Year of Publication



16 వ ప్రచురణ సంవత్సరంలో
అడుగిడుతున్న సందర్భంగా
పాఠకులకు, రచయితలకు
కృతజ్ఞతాపూర్వక అభివందనలు




బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు




# చైతన్యం
సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

## అక్టోబరు 2026

సంపుటి -16 సంచిక - 1



వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| పాఠకుల అభినందనలు | 7 |
| వార్తా విశేషాలు | 29 |
| కాశి మజిలీ కథలు | 37 |
| రాజసూయయాగము | 40 |
| శివధర్మ పురాణం- సంక్షిప్త పరిచయం | 44 |
| కలియుగ ప్రత్యక్ష దైవం | 45 |
| శ్రీ ఆంజనేయం | 46 |
| జాన్ మాస్టారు | 49 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

పాఠక దేవుళ్ళకు బతుకమ్మ , విజయ దశమి శుభాకాంక్షలు

"చైతన్యం సంకల్పబలం" పత్రిక 15 వసంతాలు పూర్తిచేసుకుని అత్యంత ఆనందంగా, ప్రపంచమంతా పరుగులు పెడుతూ 16 వ వసంతంలోకి దూసుకుపోతోంది. నిరాటంకంగా ప్రజల హృదయాలను గెలిచి, అందరి ఆదరాభిమానాలను పొందుతున్న మన "చైతన్యం సంకల్పబలం" 16 వసంతాల పండుగ జరుపుకుంటోంది అంటే దానికి ముఖ్య కారకులు మన రచయితలు, రచయిత్రులు, ఆదరిస్తున్న పాఠకులు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.

ఈ చైతన్యం సంకల్పబలం పత్రిక 2011 "విజయ దశమి" రోజున ప్రారంభించబడింది. ఈ పత్రిక ఎలా ప్రారంభించబడింది అంటే .. ముందుగా ప్రింట్ అయిన పత్రికలు అమ్మవారి ముందు ఉంచి, దసరా పూజలు (నవరాత్రులు) చేస్తూ, విజయ దశమి రోజున ఇంట్లో పూజలు అయ్యాక, హైదరాబాద్ పద్మారావు నగర్ లోని సాయిబాబా గుడికి పత్రికలు తీసుకుని వెళ్లి, అక్కడ సాయి వ్రతం చేసి, బాబా పాదాల దగ్గర పెట్టి, అక్కడ ఉన్న వారికి పంచడం జరిగింది. తరువాత ప్రజల సమక్షంలో ముఖ్య అతిథుల చేత త్యాగరాయ గానసభలో పత్రికను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఆ తర్వాత X-RAY పత్రిక నిర్వాహకులు కీ.శే. కొల్లూరి, విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో, పెద్దల సమక్షంలో "తుర్లపాటి కుటుంబరావు" గారి అధ్యక్షతన అక్కడ కూడా పత్రిక ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అప్పటి నుంచి పత్రిక ప్రతి నెలా నిర్విఘ్నంగా ప్రచురించబడుతోంది. ఆ తరువాత కొద్ది రోజులకే 2012 లో అమెరికా లోని హ్యూస్టన్ నగరంలో ప్రముఖ సాహితీ వేత్త సేవాతత్పరుడు అయిన శ్రీ చిట్టెన్ రాజు గారే స్వయంగా మన పత్రిక అక్కడి తెలుగు వారి సమక్షంలో వెబ్ సైట్ లో ప్రారంభించారు.

ఈ పత్రిక ఇన్ని రోజులు నిరాటంకంగా కొనసాగడానికి నాకు పత్రిక మొదలు పెట్టిన దగ్గరనుండి ఇంతవరకు వెనుక ఎన్నో అద్భుత హస్తాలు సలహాలను, సహాయాన్ని అందిస్తున్నాయి. అలాగే మన పత్రికలో హేమాహేమీలయిన రచయితలూ నిస్వార్థంగా, ఎంతో ప్రేమతో ఇది నా పత్రిక అనే భావనతో, నిరాటంకంగా వ్రాస్తున్నారు. వారికందరికి పేరుపేరునా కృతజ్ఞతలు. అందరి పేర్లు ఇక్కడ వ్రాయలేక పోతున్నందుకు మన్నించాలి.

మన పత్రిక రచయితలదీ, పత్రిక యాజమాన్యానిదీ ఒకటే ఆశయం. మన కుటుంబాలు, మన సమాజం, మన దేశం బావుండాలి. ఈ తరమే కాక, ముందు తరాలకు కూడా, ఈ పత్రికలో వ్రాసే ప్రతి అక్షరం అమృతంలా ఉపయోగపడాలన్న బలమైన కోరికతో మాత్రమే ఈ పత్రిక మీ ముందుకు వస్తోంది. ప్రతి ఒక్కరు ఈ పత్రికను ఆదరించడం అంటే, విజ్ఞానాన్ని పొందడమే. ఈ పత్రికలో వ్రాసే రచయితలంతా సరస్వతీదేవి పుత్రులే. సరస్వతీ దేవి మన కోసం పంపించింది ఈ రచయితలను అని నేను బలంగా నమ్ముతున్నాను. మీరు కూడా నమ్ముతున్నారు కదూ! మన పత్రికలో సుమారు 150 మంది రచయితలు, రచయిత్రులు మన పత్రికకు అత్యంత విలువైన విషయాలను అందించారు, అందిస్తూనే ఉన్నారు. శ్రీమంతం, బారసాల వంటివి మానవుడు పుట్టిన దగ్గర నుండి జీవితం చివరి అంచుల వరకు అనేక సంస్కారాలు చేసుకుంటాము. వాటినన్నిటినీ ఎందుకు, ఎలా చేసుకుంటారో అష్టాదశ సంస్కారాలుగా మన మొదటి పత్రిక నుండి ప్రచురించడం జరిగింది. ఆ విధంగా సామాజిక, రాజకీయ, ఆధ్యాత్మిక రంగాలలోని అనేక విషయాలు చైతన్యం పత్రిక ద్వారా పాఠకులకు అందించాము. వీటినన్నిటిని వ్యాసాల రూపంలోనూ, పద్యాల రూపంలోనూ, కవితల రూపంలోనూ అనేక విధాలుగా రచయితలు వ్రాయగా మన పత్రికలో ప్రచురించడం జరిగింది. ప్రజలంతా ఎంతో అభిమానంగా మన పత్రికలోని రచనలను చదివి ఆదరించారు.

తాజా గణాంకాల ఆధారంగా సెప్టెంబర్ 2026 నాటికి భారత దేశ జనాభా సుమారుగా 147.9 కోట్లు (1.479 బిలియన్లు)గా అంచనా వేయబడింది. ప్రపంచంలోనే మొదటి స్థానం. జనాభా పరంగా చైనాను అధిగమించి భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉంది. ప్రపంచ జనాభాలో 17. 8 % గా ఉంది. అంతే కాదు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశాల్లో భారత్ ఒకటి. పట్టణ ప్రాంతాల్లో దాదాపు 37. 6%మంది నివసిస్తున్నారు.

అత్యధిక జనాభా గల మన దేశం లోని అత్యధిక విద్యావంతులు మాత్రం ఎక్కువగా విదేశాలకు తరలి వెళ్లి, అక్కడ తమ జ్ఞాన సంపదను పంచుతున్నారు. దానికి ముఖ్య కారణం మన దేశంలో వనరుల అసమర్థతా? మన దేశంలో వారికి తగిన ప్రాతినిధ్యం లేకపోవడమా? ఆ విదేశాలకు వెళ్లడం అంటే? అంత సులువుగా వెడుతున్నారా? అంటే ఆ విషయం అందరికీ తెలిసిందే. తల్లిదండ్రులు ఎంతో ఖర్చు పెట్టి, కష్టపడి చదివించడం ఒక పక్క అయితే, ప్రభుత్వ (ప్రజలందరి)సొమ్ముతో విద్యాలయాలు, కళాశాలలు కట్టి, వారికి తగిన సౌకర్యాలు అందించగా, వారంతా ఉన్నత విద్యను అభ్యసించి ఇంత కష్టపడి, ఖర్చుపెట్టిన తల్లిదండ్రులను, మన దేశాన్ని వదిలి మన దేశంలో నేర్చుకున్న జ్ఞాన సంపదంతా విదేశాలకు ఉపయోగించి, ఎక్కువ సొమ్మును ఆర్జించవచ్చు అనే ఉద్దేశ్యంతో నే ఎక్కువ మంది వెళ్లిపోతున్నారు. కానీ అదే జ్ఞాన సంపదను (తెలివితేటలను)డబ్బును మన దేశానికి మాత్రమే ఉపయోగించి, మన దేశాన్ని అభివృద్ధి పరచుకోవాలనుకునే వారు చాలా తక్కువ మంది మాత్రమే ఉన్నారు. దీనికి ముఖ్యంగా మన ప్రభుత్వం కూడా కారణంగా చెప్పచ్చు. మాకు సరియైన ఉద్యోగాలు, ఆ ఉద్యోగానికి సరిపడా జీతాలు గుర్తింపు మాకు ఇవ్వడం లేదనేది, వారి వాదన. అలాగే మన దేశం, మన అభివృద్ధి అనే నినాదంతో అటు ప్రభుత్వం, ఇటు ప్రజలు కూడా కష్టపడి పునాదులు వేసుకుందాం అనే ఆలోచన అందరిలో ఉంటే సాధ్యం కానిదేది లేదు. ఇప్పుడు అమెరికాలో ట్రంప్ ప్రెసిడెంట్ అయ్యాక అక్రమ వలసదారులను గెంటేయడం, కొన్ని రకాల విదేశీయుల వీసాలకు హద్దులు పెట్టడంతో, ప్రజల్లో(ముఖ్యంగా భారతీయుల్లో)భయం ఏర్పడి, అమెరికా వెళ్లే వారి సంఖ్య చాలా వరకూ తగ్గింది. మన భారతదేశం కూడా అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ ఉండడంతో, విదేశాలలో ఉన్న మన వాళ్ళందరికీ మన దేశానికి వెనక్కి తిరిగి రావాలనే ఆలోచన కూడా మొదలైంది.

ఇక్కడ అందరం ఒకటి గుర్తుంచుకోవాలి. అభివృద్ధి చెందిన చోటకు మనం పరుగులెత్తడం కాదు, మనది అనుకున్నది ఎలాంటి ప్రాంతమైనా మనం అభివృద్ధి చేసుకోవాలి. ప్రస్తుతం పల్లెటూళ్ళు అన్నీ చాలా వరకు ఖాళీ అయిపోయాయి. పట్టణాల్లోనే ప్రజలంతా నివసించడానికి మొగ్గు చూపుతున్నారు. కారణం మన వాళ్ళందరూ పట్టణాల్లోనే ఉన్నారు అనే కారణం ఒకటైతే, పల్లెటూళ్ళో సౌకర్యాలు లేవని. ముఖ్యంగా విద్య, వైద్యం,వంటి సౌకర్యాలు లేవని పట్టణాల్లో ఉండడానికే సుముఖంగా ఉంటున్నారు. ఇక్కడ మాత్రం ప్రభుత్వం అతి పెద్ద బాధ్యత తీసుకుని, అమెరికా లాంటి దేశాల్లోలాగా, ప్రతిఊరిలో అందరికీ అన్ని సౌకర్యాలు ఉండేటట్లు చూడాలి.

మన ప్రభుత్వం వెంటనే ఈ బాధ్యత తీసుకుని ప్రతి గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తే, ప్రజలు ఉచితంగా ఏమీ కోరుకోకుండా, అభివృద్ధి చేసిన రాజకీయ నాయకులకు ఓటు వేసి గెలిపించు కుంటారు అనడంలో సందేహం లేదు. అప్పుడే ప్రజలంతా, అన్ని ప్రాంతాల్లోనూ ఆనందంగా ఉంటారని చైతన్యం సంకల్పబలం నమ్ముతోంది.

84 లక్షల జీవ రాసుల్లో మానవుడై పుట్టడం ఎంతో అదృష్టం. ప్రతి వ్యక్తికీ కుటుంబం రక్షణ లాంటిది. ఆ కుంబానికి ఇల్లు, ఆ ఇంటికి ప్రహరీ గోడ అత్యంత ముఖ్యమైనవి. అలాగే మానవుడు పెరిగి, జీవితాన్ని చక్కదిద్దుకునే విధానం ఇంకా ఎంత అద్భుతముగా ఉండాలి? ఎలా ఉండాలంటే, మనం ఎంతో సంస్కారంగా పెరగాలి. జీవి అమ్మ కడుపులో పడిన దగ్గరనుండి జీవితం చివరి దశ వరకు మనం నిర్వహించవలసిన ఎన్నో సంస్కారాలు ఉన్నాయి. ముఖ్యంగా వాటిని షోడశ సంస్కారాలని శ్రీమంతం మొదలుకుని, బారసాల, వివాహం ఇలా ఇవన్నీ ఎందుకు, ఎలా చేయాలో అంత్య దశ వరకు, ఇంకా రెంటిని జోడించి అష్టాదశ సంస్కారాలను మన రచయిత " శ్రీ పోచిన పెద్ది మురళి కృష్ణ " వ్రాయగా, మన పత్రికలో ప్రచురించాము. ఇలాంటివన్నీ ప్రజలు ఆచరించడం ఎంతో ముఖ్యమని, పత్రిక ప్రారంభం నుండి ప్రచురిస్తూ వస్తున్నాము. అత్యంత విలువైన పురాణాలను, ఇంకా ఎన్నెన్నో ధారావాహికంగా రచయితలు ఒక నెల కూడా గ్యాప్ లేకుండా ప్రతి నెలా వ్రాయగా, ప్రచురిస్తున్నాము. అలాగే మన పెద్దలు ఆలోచించి ఎన్నో రకాల పండుగలను ఏర్పాటు చేశారు. ఆ పండుగలు ఎందుకు చేసుకోవాలి? ఎలా చేసుకోవాలి? వాటిని గురించే కాక, తీర్థ యాత్రలు

ఇలా అనేకానేక యాత్ర స్థలాల గురించి, బడ్జెట్ గురించి మన రచయిత "శ్రీ కొత్త రామానందం" వ్రాయగా మన పత్రికలో ప్రచురిస్తున్నాము. అలాగే ఓ మహిళా నీకు జేజేలు లాంటి ఎన్నెన్నో ప్రజలకు ఉపయోగకరంగా ఎన్నో విషయాలను"శ్రీమతి వి. నిర్మల" వ్రాయగా పత్రికలో ప్రచురించాము. "శ్రీ ఎలెక్ట్రాన్" సామాజిక అంశాలను తీసుకుని, సమాజ శ్రేయస్సు గురించి ఎన్నెన్నో అద్భుతమైన కథలుగా, వ్యాసాలుగా అందించారు మన పత్రికకు. "శ్రీ ముడుంబై వెంకటాచార్యులు" కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు గురించి అద్భుతంగా ధారావాహికంగా వ్రాస్తుంటే మన పత్రికలో ప్రచురిస్తున్నాం.

"శ్రీ పాలకుర్తి రామమూర్తి గారు" మహాభారతంలోని కుంతీదేవి, ధృతరాష్ట్రుడు, ద్రౌపది, శుక మహర్షి ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. అన్నిటి గురించి ఎంతో వివరంగా, మనకు తెలియని ఎన్నెన్నో వ్రాయగా మన పత్రికలో ప్రచురిస్తున్నాము. "శ్రీమతి పాలకుర్తి ఉమాదేవి" సతీ దేవునితో శివుని వివాహం గురించి పద్య శైలిలో ఎంతో అద్భుతముగా వ్రాసారు. డా. మాదిరాజు బ్రహ్మానందరావు "కాశీ మజిలీ కథలు" ఎంతో వివరంగా, అద్భుతంగా వ్రాస్తున్నారు. "శ్రీ చిలకమర్తి దుర్గా ప్రసాదరావు", సంస్కృతం అందరికి రావాలి అనే ఉద్దేశ్యంతో, మన పత్రికకు సంస్కృత భాషను అందించారు. అంతే కాక ఎన్నెన్నో పురాణ గాధలను, ప్రజలు తెలుసు కోవాలనే ఉద్దేశ్యంతో అనేక వ్యాసాలను వ్రాయగా మన పత్రికలో ప్రచురించాము. శ్రీమతి చిలకమర్తి లక్ష్మి కుమారి "సమయం విలువ" ఇలా కాలం విలువ తెలుసు కోవాలంటూ, ఇలాంటివి ఎన్నెన్నో ప్రజలకు ఉపయోగకరంగా వ్రాయగా మన పత్రికలో ప్రచురించాము. "శ్రీ యర్రమిల్లి రామారావు" సుభాషితాలు వ్రాయగా, శ్రీ బిమిడి ప్రసాద రావు తల్లి బిడ్డ వ్రాయగా, శ్రీమతి "రమ సోమయాజుల" వ్యాసం వ్రాయగా మన పత్రికలో ప్రచురించాము.

ఈ విధంగా 15 సంవత్సరాలుగా శ్రీ భువనచంద్ర, శ్రీ వేమూరి వేంకటేశ్వరరావు, శ్రీమతి ఆదూరి హైమవతి, శ్రీమతి భారతీదేవి పమ్మి, శ్రీ తుమ్మూరి రామమోహనరావు, శ్రీ పోడూరి శ్రీనివాసరావు, నండూరి సరోజాదేవి, శ్రీమతి అనంతలక్ష్మి ఇలా దాదాపు 150 మంది రచయితలు, రచయిత్రులు మన పత్రిక లో ఎన్నెన్నో ప్రజల శ్రేయస్సును, అందరి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ధారావాహికంగా, కథల రూపంలో, వ్యాసాల రూపంలోను వ్రాయగా, మన పత్రికలో ప్రచురించాము. ఇక్కడ నేను రచయితల అందరి పేర్లు, వారంతా వ్రాసిన రచనల పేర్లు వ్రాయలేక పోతున్నందుకు మన్నించాలి.

ఇవి మాత్రమే కాక మన పత్రిక వీడియో రూపంలో అనేక విషయాలను చదివి అందించడం జరిగింది. అంతే కాదు ఎంతో మంది ప్రముఖుల ఇంటర్వ్యూలు, డాక్టర్ల ఇంటర్వ్యూలు కూడా ప్రజలకు అందించాము. అందుకు గాను మన పత్రికకు 4 వరల్డ్ రికార్డులు వచ్చిన విషయం అందరికి విదితమే. అలాగే ప్రజల మనస్సులను దోచుకునే చక్కని పాటలను అద్భుతమైన గాయనీ గాయకులు పాడి వినిపించి శ్రోతలను ఆనందభరితులను చేయగా, "స్వరరాగ స్రవంతి" పేరుతో వీడియోను కూడా తీసుకురావడం జరిగింది.

మన పత్రిక లో ప్రచురించబడుతున్న ప్రతీ అక్షరము ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో ఈ పత్రికను తీసుకొస్తున్నాము. అందుకు మన సరస్వతీ పుత్రులయిన రచయితలు నిస్వార్ధంగా, సమాజ శ్రేయస్సే తమ శ్రేయస్సుగా భావించి వ్రాస్తున్నారు. ఎంతో శ్రమకోర్చి వారి విలువైన సమయాన్ని వెచ్చించి, మనకోసం వ్రాస్తున్న ప్రతి రచయితకు ఎంతో రుణపడి ఉన్నాం అనడంలో అతిశయోక్తి లేదు, ప్రతి రచయితకు మనస్ఫూర్తిగా అనేకానేక ధన్యవాదాలు, నమస్కృతులు అందజేస్తున్నాను మన పత్రిక ద్వారా మన పాఠకులంతా మన రచయితలూ వ్రాసే ప్రతి అక్షరం చదివి, అందులోని విషయాల అనుభూతిని పొందవలసిందిగా కోరుతున్నాను. మన కుటుంబం, మన సమాజం, మన దేశం శ్రేయస్సే మన అందరి ఆశయం.



సర్వేజనా సుఖినోభవంతు

తీగవరపు శాంతి

# పత్రిక 16 వ వసంతంలో అడుగుతున్న సందర్భంగా పాఠకుల అభినందనలు

ఇప్పుడు మన "చైతన్యం సంకల్పబలం " పత్రిక అంటే అశేష పాఠకుల మానస పుత్రిక. 16 ఏళ్ల జవ్వని అయింది. 13 అంటే 13th నించి 19 వరకు టీనేజ్ అంటాం. అయితే ఆ టీనేజ్ లోనూ ముఖ్యమైనది 16th. 16 ని షోడశ అంటారు. జగదాంబని కూడా షోడశి అంటారు . ఎందుకంటే పదునారు కళలతో సర్వ చైతన్యమై నిరంతరం వెలుగుతూనే ఉంటుంది కనుక. అమ్మవారికే కాదు చంద్రునికీ 16 కళలున్నాయి. మన వ్రతాల్లో కూడా ముత్తైదువులకు 16 రకాల పండ్లను వాయినం ఇస్తారు, షోలా (సోలా సింగార్ ) సింగర్ అని కన్నెలకు, వధువులకు 16 విధాలుగా నగలు నాట్యాలలో ) అలంకరిస్తారు. ఇది చాలా ముఖ్యమైన,ముచ్చటైన ఘట్టం. ఏదెలా చూపినా ఓ అమాయకమైన కన్నెపిల్ల , అద్భుతమైన వ్యక్తిత్వాన్ని సంతరించుకునేదే 16 ఏళ్ళ వయసు. మన పత్రిక కూడా ప్రతి సంవత్సరమూ ఎదుగుతూ, అనేకా నేక శీర్షికలతో పాఠకుల్ని అలరిస్తూ, యుక్త వయసుకి చల్లగా అందంగా అణుకువగా చేరింది.



ఇప్పుడు మనందరినీ మరింత శ్రద్ధగా, మరింత ఆదరణాప్యాయాలతో అనేకానేక అందమైన, నవ్యమైన, నాణ్యమైన శీర్షికలతో మనని అలరిస్తుందని మనస్ఫూర్తిగా నమ్ముతూ, ఈ పదహారవ జన్మదిన శుభాకాంక్షలతో అభినందిస్తూ

... మీ **భువనచంద్ర**, చెన్నై



చైతన్యం సంకల్ప బలం మ్యాగజైన్‌ను మొదటిసారి చూసినప్పుడు, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వంటి క్షణాల్లో ఆకట్టుకునే కంటెంట్‌కు అలవాటుపడిన ఈ రోజుల్లో, ఓపికగా కూర్చొని మ్యాగజైన్ చదివేవారు ఎంతమంది ఉంటారో అనిపించింది. కానీ మెల్లగా ఇందులోని చిన్న కథలు, వ్యాసాలు చదవడం అలవాటై, వాటిని ఎంతో ఆస్వాదించడం మొదలుపెట్టాను. కాసేపు ఫోన్ పక్కన పెట్టి ప్రశాంతంగా చదవడం మనసుకు ఎంతో హాయిగా అనిపిస్తుంది.

ప్రతి సంచికను క్రమం తప్పకుండా తీసుకువస్తున్న రచయితలు, సంపాదకులందరి ఓర్పు, శ్రమ, అంకితభావానికి హృదయపూర్వక అభినందనలు!

**దీప**, Seattle, USA

'చైతన్యం సంకల్పబలం' మాస పత్రిక నిరాఘాటంగా 15 సం!!లు పూర్తి చేసుకుని 16 వ సంవత్సరంలోకి కాలిడిన శుభ తరుణంలో సోదరి శాంతి గారికి నా అభినందనలు. పత్రిక విజయానికి మీ ఓర్పు, సహనం, దృఢ సంకల్పం, సమయస్ఫూర్తి, కలుపుగోలు-తనం, ఎంతగానో దోహదపడ్డాయి. ఒక గృహిణిగా, ఒక రచయిత్రిగా, ఒక పత్రికా సంపాదకీయరాలుగా, మీరు నిర్వహించిన పాత్ర అద్వితీయం. మీకు స్వతహాగా శ్రమించే తత్వం, సానుకూల వైఖరి క్రమశిక్షణ మెండుగా ఉండటం వల్ల, భర్త గారి అండదండలు పరిపూర్ణంగా లభించుట వల్ల, 'చైతన్యం సంకల్పబలం' పత్రిక సరైన దిశలో పయనించి అందరి ప్రశంసలు చూరగొన్నారు. ఎందరెందరో మహానుభావులు, కవులు, కవయిత్రులు, తమ వంతు సహాయ సహకారాలు అందించారు. ఇంకా అందిస్తూనే ఉన్నారు. మీ సంకల్పం, సంకల్పాన్ని బట్టి ఆచరణ, ఆచరణ బట్టి లభించే ఫలితాలు వచ్చాయి. ముఖ్యంగా మీ నిబద్ధత, వివేకం, ఏకాగ్రత 'చైతన్యం సంకల్పబలం' పత్రికను విజయ మార్గాన నడిపించాయి. అనేక ప్రసంశలు, రివార్డ్స్ తెచ్చిపెట్టాయి. మనందరి 'చైతన్యం సంకల్పబలం' ముమ్ముందు మీ పర్యవేక్షణలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. అది నా ఆకాంక్ష. ' చైతన్యం ప్రథమ సంచిక నుండి నేటి వరకు నా వ్యాసాలను నిరవధికంగా ముద్రించి, నాకు తగిన గుర్తింపు ఇచ్చిన సోదరి శాంతి గారికి నా ధన్యవాదములు. సర్వేశ్వరుడు ఎల్లవేళలా మీ పైన, మీ కుటుంబ సభ్యుల పైన కృపా వర్షాన్ని కురిపించి కీర్తి ప్రతిష్టలు, ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని మనసారా వాంఛిస్తున్నాను.



ఆశీస్సులతో,

**డా. కె. రామానందం**, హైదరాబాదు

ముందుగా పదహారేళ్ళ పండుగ జరుపుకుంటున్న పడుచు పిల్ల "చైతన్యా"నికి నా శుభాకాంక్షలు. ముందు ముందు మరిన్ని సొబగు లద్దుకుని తళుకులు దిద్దుకుని పత్రికా రంగం లో ఉజ్వల తారగా ప్రజ్వలిల్లాలని మనసారా కాంక్షిస్తూ అభినందనలు తెలుపుతున్నాను. ఈ పోటీ ప్రపంచం లో ఒక పత్రికను పదహారేళ్లపాటు నిర్వి రామంగా,నిరాటంకంగా నడిపించడం అన్నది సామాన్యమయిన విషయం కాదు. దానిని దిగ్విజయంగా సాధించిన ఈ పత్రికా సంపాదకురాలు శ్రీమతి శాంతిగారు కూడా సామాన్యులు కారు. ఆవిడ కృషి, పట్టుదలలే ఈ విజయానికి కారణం. ఆమె సంకల్పం బలమయినది.వారికి ప్రత్యేక అభినందనలు. సాంఘిక, రాజకీయ, సంగీత, సాహిత్య, ఆధ్యాత్మిక చైతన్యానికి దోహదం చేస్తున్న ఈ పత్రిక కృషి ప్రశంసనీయం.ప్రకాశకులే పేర్కొన్నట్టు ఇది సామజిక విలువలున్న పత్రిక. పత్రికా నిర్వాహకుల సంకల్పం చాలా వరకు సిద్ధించింది. శ్రీమతి శాంతి గారి ఆధ్వర్యం లో ఈ పత్రిక దిన దిన ప్రవర్ధ మానమౌతూ రజతోత్సవం, స్వర్ణోత్సవం జరుపు కోవాలని కాంక్షిస్తూ మరోసారి వారికి అభినందనలు తెలియ చేస్తున్నాను.



**కామేశ్వరి మొక్కరాల**, హైదరాబాదు

సంస్కృతి, సంప్రదాయములకు నెలవైన "చైతన్యం" పత్రిక నవనవోన్మేషంగా వర్ధిల్లి 16 వ సం||లో అడుగుపెట్టుచున్న శుభసందర్భముగా పత్రికకు, పత్రికాధిపతులకు ' రచయితలకు శుభాకాంక్షలు. ఇదే సంప్రదాయం కొనసాగిస్తూ రజతో త్సవం, స్వర్ణోత్సవం, వజ్రోత్సవం, శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలని ఆ కాంక్షిస్తూ ,ఆ శక్తి యుక్తులు భగవదనుగ్రహం మీ పై వర్షించా-లని కాంక్షిస్తున్నాను



: పోచినపెద్ది మురళీ కృష్ణ, హైదరాబాదు

చైతన్యం సంకల్పబలం – ఒక సామాజిక సంకల్పం

“చైతన్యం సంకల్పబలం” సామాజిక విలువలకు ప్రాధాన్యత-నిచ్చే మాస పత్రికగా తన ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటోం-ది. పత్రికలో సంపాదకీయం, వార్తా విశేషాలు, విద్య, సామాజిక అంశాలు, కథలు, పురాణ సాహిత్యం, సంస్కృతి, బాధ్యత, నాయ-కత్వం, సమయ విలువ వంటి విభిన్న అంశాలకు స్థానం కల్పి-స్తున్నారు. చైతన్యం సంకల్పబలం అనే పేరు కూడా ఒక ఆలో-చనను ప్రతిబింబిస్తుంది—చైతన్యం కలిగిన మనసు మంచి ఆలోచనను పుట్టిస్తుంది; మంచి ఆలోచన మంచి సంకల్పం-గా మారుతుంది; మంచి సంకల్పం సమాజంలో సానుకూల మార్పుకు దారితీస్తుంది.చైతన్యం మాసపత్రిక 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు చాలా గర్వంగా, ఆనందంగా ఉంది. మీరు అన్నీ చాలా బాగా చేస్తారు. నేను ఒక్క-క్కటీ చదువుతుంటే మళ్ళీ మళ్ళీ చదవాలనిపిస్తుంది. స్వర రాగ ప్రవంతి లో మీ పాటలు చాలా అద్భుతంగా వీనుల విందుగా ఉంటాయి. మీ పత్రిక రజతోత్సవాల, స్వర్ణోత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటూ

మీ శ్రేయోభిలాషి



అరుణ పతంజలి, హైదరాబాదు

చైతన్యం పత్రిక పేరే కాకుండా చదువుతున్న పాఠకుల్లో కూడా చైతన్యం తీసుకువస్తున్నారు. ఎంతటి పేదవారైనా, ధనవం-తులనైనా సమానంగా వారి గొప్పతనాన్ని చాటించే చైతన్యం అందరికీ ఆదర్శనీయం. అంతే కాదు శాంతి గారు ప్రేమగా వ్రాసినా, మాట్లాడినా ఎదుటి వారిలో కూడా చైతన్యం వస్తుంది.

-మీ వసుంధర, హైదరాబాదు



సంపాదకులు,
చైతన్యం - సంకల్పబలం మాసపత్రిక...
హైదరాబాద్,



పత్రిక పేరు చైతన్యం - సంకల్పబలం. ఇది సామాజిక విలువల మాసపత్రిక. సంపాదకులు "శాంతి"గారు. పాఠకులు సహృదయులు.
Humans are not Static but Dynamic అంటారు ఓషో. Static అనేది జడత్వానికి ప్రతీక కాగా Dynamic అనేది "చైతన్యం"నకు ప్రతీక. చైతన్య శీలియైన మానవుని "సంకల్పబలం" మానవ విలువల ఆధారితంగా సాగితే ఉన్నస్థితి-నుండి ఉన్నత స్థితికి మార్గం చూపుతుంది. దానినే జాత్యంతరీకరణ అందాము. జ్ఞానం సమాచారం అందిస్తుంది. సమాచారం సక్రమమైన పద్ధతిలో సమన్వయం చేయగలిగితే అది విజ్ఞానంగా పలకరిస్తుంది (నేను ఆధ్యాత్మికంగా కాని తాత్త్వికంగా గాని చెప్పడంలేదు). విజ్ఞానం వివేచనాయుతమైన వేళ అది "తెలివి" లేదా "యెఱుక"గా పరిఢవిల్లుతుంది. ఈ ప్రక్రియా సాధనలో ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది.. చైతన్యం - సంకల్పబలం మాసపత్రిక.
ఒక పత్రిక స్థాపన సులువేనేమో కాని నిర్వహణ క్లిష్టతరమైన పని. యజ్ఞనిర్వహణకు పత్రికా నిర్వహణకు సామ్యం ఉన్నదని నేను భావిస్తాను. ముఖ్యంగా మహిళలు సంపాదకులైన వేళ అది మరింత క్లిష్టమైన పని. అయినా శ్రీమతి శాంతిగారు తమ నిర్వహణా సామర్థ్యంతో గత 15 సంవత్సరాలుగా దానిని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతూ వేలమంది పాఠకులను దేశవిదేశాలలో సంపాదించుకోవడం విశేషమైనది. వివిధ భాగాలలో ఈ పత్రిక వెలుగు చూస్తున్నది. సమకాలీన సమస్యలపై వ్యాసాలు, సంపాదకీయాలు, యాజమాన్య నిర్వహణపై వ్యాసాలు, శాస్త్రీయ అంశాలపై వ్యాసాలు, దేశవిదేశాలలో జరుగుతున్న సంఘ-టనలపై విశ్లేషణాత్మక వ్యాసాలతో పాటుగా దర్శనీయ ప్రదేశాల సమాచారాన్నీ సముచితమైన పద్ధతిలో అందించడం వల్ల పత్రిక అన్ని స్థాయిల, వర్గాల పాఠకుల మన్ననలను పొందడం జరుగుతున్నది.
అక్షరం అక్షరమైనది. అక్షర ఉపాసన అక్షయమైన ఫలితాన్ని ఇస్తుంది. దానిని సమాజంతో పంచుకున్న-వేళ అది మనలోని వ్యక్తిత్వాన్ని వ్యక్తిమత్వంగా పరివర్తన చెందిస్తుంది. అంతర్గతమైన మనోభారాన్ని తగ్గి-స్తుంది. శాంతిని, ఆనందాన్ని పంచుతుంది. జ్ఞానం విజ్ఞానంగా (విశేషతో జ్ఞానం విజ్ఞానం) మారడంలో అక్షరం చేసే సహాయం నిజానికి "అక్షయ్య"మైనది.
ఇన్ని సంవత్సరాలుగా శ్రీమతి తీగవరపు శాంతిగారి అక్షర తపస్సు నిర్విఘ్నంగా కొనసాగడానికి వారి భర్త సహకారం అపూర్వం. అంతే మొత్తంలో వారి కుటుంబ సభ్యుల సహకారమూ అందే ఉంటుంది. పదునైదు సంవత్సరాలుగా నిరంతరం శ్రమిస్తూ జిజ్ఞాసువులకు అక్షర భిక్షను అందిస్తున్న శ్రీమతి శాంతి-గారికి, వారికి సహకరిస్తున్న సంపాదక మండలికి శుభాకాంక్షలు.
సమున్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని దానిని సాధించేందుకు నిరంతరం కృషిచేసే పత్రిక యాజమాన్యానికి మరొక్కమారు శుభాకాంక్షలతో ... స్వస్తి...

- పాలకుర్తి రామమూర్తి , హైదరాబాదు

ఒక దశాబ్దానికి పూర్వం నేను బెంగళూరు వెళ్ళినప్పుడు కవనశర్మగారిని వారి యింటను కలవడం జరిగింది. అప్పుడాయన చైతన్యం. సంకల్పబలం అచ్చుపత్రిక చూపించి, ఆ పత్రికకు కథలు పంపరాదా అని సూచించి, నేను పేజీలు చూస్తున్న సమయంలో శాంతిగారికి నా పేరు అవీ పరిచయం చేసేశారు. అప్పటికే ఆ పేజీలలో కవనశర్మ, వేమూరి వెంకటేశ్వరావు,భువనచంద్ర, కె. రామానందం ఇత్యాది ప్రముఖ రచయతల రచనలు కనబడడంతో తలుపాను. శాస్త్ర, సాంకేతిక, పౌరాణిక, ఆధ్యాత్మిక నేపధ్యాలలో గద్య, పద్య, గేయ, కథ రూపాలలో సాహిత్యం ఆనాటికీ, ఈ నాటికీ కళాత్మకంగా, ప్రమాణాలతో కొనసాగుతోనే ఉంది. శ్రీమతి శాంతిగారి సంపాదకత్వం ఇవే ప్రమాణాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ,



- **ఎలక్ట్రాన్,** వరంగల్

చైతన్యం మాసపత్రిక నిజంగా చైతన్యవంతమే. సాహిత్య, సామాజిక, రాజకీయ విలువలను ప్రకటిస్తున్న పత్రిక యాజమాన్యం అభినందనీయం. వినాయకచవితి సందర్భంగా వెలువడిన సెప్టెంబర్ 2026 సంచికలో ధృతరాష్ట్రుని పుట్టుక నుండి గిట్టుట వరకు గల జీవనయానాన్ని పరిశోధనాత్మక వ్యాసాన్ని అందించిన పాలకుర్తి రామమూర్తిగారు; కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామిని వైభవాన్ని దర్శింపజేయించిన డా. కె. రామానందం గారు అభినందనీయులు. అట్లే డా. కె. రామానందం గారికి నవతి సంవత్సర జన్మదిన శుభాకాంక్షలు. డా. పోచనపెద్ది వేంకటమురళీకృష్ణ గారు తలపెట్టిన స్కాందపురాణ నామనిఘంటు రచన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. ఉత్తరీయం, పంచెకట్టు విధివిధానాచారాంతర్యాలను తెలిపిన సూరి సుబ్రహ్మణ్య శర్మగారు ప్రశంసనీయులు. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యచరిత్రనందిస్తున్న శ్రీముడుంబై వేంకటాచార్యులవారికి నమస్సులు.



- **డా. మాదిరాజు బ్రహ్మానందరావు,**
హైదరాబాదు

సంకల్పం నుంచి శిఖరం వరకు – పదిహేను వసంతాల 'చైతన్య సంకల్పం' విజయ ప్రస్థానం" పదిహేను వసంతాలను విజయవంతంగా పూర్తి చేసుకుని, ఈ విజయదశమి పర్వదినాన పదహారవ వసంతంలోకి అడుగుపెడుతున్న 'చైతన్య సంకల్పం' వీడియో మ్యాగజైన్‌కు హృదయపూర్వక శుభాభినందనలు!



కాలం కదిలే ప్రతి అడుగులోనూ తనదైన ముద్రను వేస్తూ, సంకల్పాన్ని స్ఫూర్తిగా, స్ఫూర్తిని సాధనగా, సాధనను విజయంగా మలుచుకుంటూ 'చైతన్య సంకల్పం' సాగిస్తున్న ఈ విజయ ప్రస్థానం నిజంగా అభినందనీయమైనది... అనుసరణీయమైనది.

ఈ విజయగాథ వెనుక నిరంతర శ్రమ, నిబద్ధత, సృజనాత్మకత, సామాజిక స్పృహల సమ్మేళనంగా నిలిచిన ప్రధాన సంపాదకులు శ్రీమతి శాంతి గారి అవిరళ కృషి ఒక అజేయ సంకల్పానికి ప్రతిరూపం. ఆమె అక్షర సాధనకు, ఆలోచనా వైభవానికి, వీడియో మాధ్యమం ద్వారా సమాజానికి అందిస్తున్న సేవకు ఈ పదిహేనేళ్ల విజయ ప్రస్థానమే సజీవ సాక్ష్యం. 'చైతన్య సంకల్పం' సాధించిన విశిష్ట విజయాలను, సమాజానికి అందించిన విశేష సేవలను, సృజనాత్మక రంగంలో సృష్టించిన ప్రత్యేక ముద్రను పరిగణనలోకి తీసుకుని, స్కోర్ మోర్ ఫౌండేషన్ తరపున పలు ప్రపంచ రికార్డులతో సత్కరించే అవకాశం లభించడం మాకు ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగిస్తోంది.

ఒక సంకల్పం అక్షర రూపం దాల్చితే అది ఆలోచన, ఆలోచన కార్యరూపం దాల్చితే అది సాధన, సాధన శిఖరాలను అధిరోహిస్తే అది చరిత్ర! ఆ చరిత్ర పుటల్లో'చైతన్య సంకల్పం' పేరు మరింత వెలుగొందాలని, ఇంకెన్నో మైలురాళ్లను అధిగమిస్తూ, మరెన్నో విజయ శిఖరాలను అధిరోహిస్తూ, సమాజానికి మరింత చైతన్యాన్ని, స్ఫూర్తిని, సంకల్పాన్ని పంచుతూ శత వసంతాల విజయ ప్రస్థానానికి బాటలు వేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

విజయదశమి శుభాకాంక్షలతో...

'చైతన్య సంకల్పం' విజయ ప్రస్థానానికి హృదయపూర్వక అభినందనలు!

**డా. పట్టాభి రామ్ తుర్లపాటి, విజయవాడ**

బహుగ్రంథ కర్త, ప్రపంచ రికార్డు గ్రహీత , పాత్రికేయులు & సంపాదకులు

స్కోర్ మోర్ ఫౌండేషన్



పదిహేను వసంతాలను విజయవంతంగా పూర్తి చేసుకుని, ఈ విజయదశమి పర్వదినాన పదహారవ వసంతంలోకి అడుగుపెడుతున్న 'చైతన్య సంకల్పం' పత్రిక సంపాదకురాల శ్రీమతి తీగవరపు శాంతి గారికి శుభాభినందనలు హృదయపూర్వక శుభాభినందనలు!

ఆశీస్సులతో

**- వేమూరి వేంకటేశ్వరరావు,**

**Pleasanton, California, USA**

చైతన్యం సంకల్పబలం ఈ పదంలోనే ఉంది సంకల్పబలం. చైతన్యం అనే పేరు అవును అది అక్షరాలా నిజమయింది అని చెప్పడానికి ఏ మాత్రం సందేహం లేదు. .ఎందుకంటే ఈ పత్రిక అందమైన 16 వ సంవత్సరంలోకి అడుగు పెడుతోంది. 15 ఏళ్ళు పెళ్లి వయసు అనగానే మనందరికీ గుర్తుకొచ్చేది చంద్రుడిలో దాగిఉన్న 16 కళలు అందంగా పుణికి పుచ్చుకునే అందంగా బాహ్య ప్రపంచానికి కనిపించడం అంటాము. అందుకే పత్రిక కూడా సంకల్పబలం చేత 16 కళలు, అందాలు ఒక్కటొక్కటిగా చేర్చుకుంటూ, తాను ఎంతో చైతన్యాన్ని అందిస్తూ, పాత సాంప్రదాయాలను మరువకుండా కొత్త తరం అభివృద్ధిని కూడా అందుకుంటూ సమాజానికి ఒక కొత్త ఒరవడిని తీసుకురావడానికి ప్రయత్నిస్తూ, అంతర్జాల మాధ్యమంగా కూడా ఒక పత్రికగా వెలుగొందుతున్న ఏకైక పత్రిక ఈ చైతన్యం సంకల్పబలం. ఇలా చెప్పుకుంటూ పోతే పత్రిక అంతా ఈ వ్యాసమే అవుతుంది.



ఇంతటి అద్భుతమైన పత్రికను నడిపిస్తూ అహర్నిశలు శ్రమిస్తూ, ఈ వయస్సులో కూడా ఇంత శ్రమ తీసుకుని సమాజంలో తనదైన బాధ్యతను నెరవేరుస్తూ, గుర్తు చేస్తూ, ముందుకు సాగుతున్న శ్రీమతి తీగవరపు శాంతి గారికి, అలాగే తెర మీద అక్షరాలు అందంగా ఉండాలంటే ... తెర వెనుక నడిపే వాళ్ళు కూడా అంతే అండగా ఉంటూ కష్టపడాలి కదా! అలా కష్టపడుతున్న బృందం సభ్యులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

మరిన్ని అందమైన 16 లు తన ఖాతాలో ఈ చైతన్యం సంకల్పబలం వేసుకోవాలని మనసారా కోరుకుంటున్నాను. ఇట్లు

**మహాలక్ష్మి, బెర్హంపూర్, ఒడిశా**

చైతన్యం పత్రికకు పదహారవ సంపత్సరం పుట్టినరోజు పండుగ సందర్భంగా మీకందరికీ శుభాకాంక్షలు.

ఇంతే వైభవంగా మీరు ఇంకెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నాను.

చైతన్యం పత్రిక అన్ని రంగాలలో జరిగే విషయాలను ఎంతో వివరంగా రాస్తారు. ఏ వయసు వారు అయినా, ఏ రకమైన ఇంట్రెస్ట్ ఉన్న వారైనా సరే ఎన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. శాంతి గారు మంగళంపల్లి వారి గురించి ఎన్నో విషయాలు చెప్పారు. ఇలా సంగీతం విషయం లో కానీ, మహిళల విషయం లో కానీ ఎన్నో విషయాలు నేర్చుకునే అవకాశం కలిగించే ఈ చైతన్య పత్రిక ఎంతో ముందుకు వెళ్ళాలి అని భగవంతుని కోరుకుంటున్నాను



**- Sri Lakshmi, Ann Arbor, Michigan, USA**

# సంకల్పబల పర్వం

ఆదూరి.హైమవతీశ్రీనివాసరావు



ఎవరికైనా పుట్టిన మొదటి పదేళ్ళూ ఆటపాటల పర్వం.

రెండు పదుల్లో విద్యాపర్వం.

మూడు పదుల్లో ఉద్యోగపర్వం

నాలుగు పదుల్లో వైవాహికపర్వం .

ఐదుపదులు పిల్లల పర్వం

ఆరుపదులు బాధ్యత పర్వం

ఏడుపదుల్లో విశ్రాంతపర్వం.

ఎనిమిపదుల్లో ఆరోగ్యపర్వం.

తొమ్మిదిపదుల్లో -నిరాశాపర్వం

పదిపదుల్లో -స్వర్గారోహణాపర్వం

మానవజీవితం పర్వాలమయం .

ఐతే సంకల్పబలం పత్రిక ఆరుపదుల్లో అరుదైన పర్వంలో కొనగాగుతున్నది .

గుర్తింపు, పాఠకాదరణ, చదువరులమనస్సుల్లో స్థానం ఏర్పరచుకు ధ్వజారోహణాపర్వంలో ఉంది.

దేశ, విదేశ, రాష్ట్ర వార్తావిశేషాలతో ఎప్పటికప్పుడు నిత్యనూతన పర్వంలో ఉంటున్నది.

మంచి వాగ్మయం, ఆసక్తికరమైన కథలు, కవితలు, నూతన విషయాలతో సాహిత్యపర్వంలో ఉంది.

అధునాతన విజ్ఞాన విషయాల్లనందిస్తూ వైజ్ఞానిక పర్వంలో విహరిస్తున్నది.

తీగవరపు ఆధారంతో శాంతి పర్వంలో కొనసాగుతూ ప్రఖ్యాత పర్వానికి ఎదగాలని ఆశిస్తూ

- ఆదూరి హైమవతీశ్రీనివాసరావు

పుట్టపర్తి



సెప్టెంబర్ చైతన్యం సంకల్ప బలం సంచికను చూశాను. కాశీ మజిలీ కథలు ఇప్పటి తరం తెలుసుకోవడానికి అవసరం. అలాగే ఎలక్ట్రాన్ గారి 'బెంచీ మీద నుంచో' బాగుంది. సంపాదకీయంలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రీయ అంశాలను రాశారు. ఎడిటోరియల్ లో ఇన్ని అంశాలు అవసరం లేదేమో. క్రోనలాజికల్ గా ఇచ్చినట్లు అనిపించింది. అంశాల రచనలో వ్యాఖ్య కన్నా ... వార్త రాసే శైలి ఎక్కువగా కనిపించింది. ఎడిటోరియల్ లో వార్తాం శాన్ని టూకీగా చెప్పి, ఎక్కువ భాగం విశ్లేషణకు కేటాయిస్తే బాగుండేది.
పైగా ఎడిటోరియల్ పక్క పేజీలోనే వార్తాంశాలు ఉన్నాయి. రెండు చోట్లా వార్తలే ఉన్నాయి. ఏదో ఒక చోట ఇస్తే చాలు. పత్రికలో దాదాపు 26 పేజీలు వార్తలే ఉన్నాయి.
ఆ పేజీలు తగ్గించవచ్చు.

_ వి. మధుసూదనరావు
హైదరాబాదు

(కనీసం 50% పుటలు ప్రజోపకరమైన అంశాలు,వార్తలకు కేటాయించాలన్ది ప్రభుత్వ నియమం- ఎడిటర్)



పదహారేళ్ళ ప్రాయం

మా చైతూ (మన చైతన్యం - సంకల్పబలం మ్యాగజైన్ ను నేను అలాగే ముద్దుగా చైతన్య అనీ, చైతూ అని పిలుస్తూ ఉంటానన్న మాట) కి అప్పుడే పదహారేళ్ళ వయసు వచ్చిందట. స్వీట్ సిక్స్ టీన్ లోకి అడుగు పెట్టిందంటే ఎంత ఆనందంగా ఉంది. మన సోదరి శ్రీమతి శాంతి, ఎంతో చైతన్యం తో సంకల్పబలం తో పదిహేను సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ మానస పుత్రిక మన అందరి అభిమాన పత్రిక అయిందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. క్రమశిక్షణతో, సద్భావంతో పెంచిన ఆ పాప చైతూ దిన దిన ప్రవర్ధమానం గా పెరుగుతూ.. పలుకుల వాణి గా (ఆడియో గా), సంగీత సరస్వతి గా (స్వర సుధా తరంగిణి గా), రూప లావణ్య సౌందర్యవతిగా (వీడియో మ్యాగజైన్ గా) రూపాంతరం చెందుతూ మన అందరి ఆదరాభిమానాలను చూరగొంది కదా. తన ముద్దు ముద్దు మాటలతో, తప్పటడుగులతో, ఈ మామయ్య గుండెలమీద ఆడుకున్న మా చిట్టితల్లి చైతూ ఇలాగే దిన దిన ప్రవర్ధమానం గా ఎదిగి మరింత పేరు ప్రఖ్యాతులు సంపాదించి, అందరి ఆదరాభిమానాలను చూరగొనాలని ఆశిస్తూ, ఆశీస్సులు అందిస్తూ, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తూ..
మామయ్య

- డా పోడూరి శ్రీనివాస్ రావు, హైదరాబాదు

చైతన్యం సంకల్ప బలం పత్రికకు స్వీట్ సిక్స్‌టీన్ శుభాకాంక్షలు!




పదహారో వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా హృదయపూర్వక అభినందనలు.

మేము ప్రతి ఎడిషన్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తూ ఉంటాము. ముఖ్యంగా కాశీమజిలి కథలు మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. కథను పూర్తి చేయకుండా తదుపరి సంచికకు కొనసాగిస్తే, "తర్వాతి సంచిక ఎప్పుడు వస్తుందా?" అని ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుంటాం.

రాజకీయాలు,సమాజం,ఆధ్యాత్మికత వంటి అనేక అంశాలపై చక్కటి, విలువైన సమాచారాన్ని అందించడం ఈ పత్రిక ప్రత్యేకత. పాఠకులకు విజ్ఞానాన్ని, ఆలోచనను, ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందిస్తూ ఇన్నేళ్లుగా విజయవంతంగా కొనసాగుతున్నందుకు అభినందనలు.పత్రిక సంపాదకురాలు శ్రీమతి తీగవరపు శాంతి అక్కయ్య కృషి మరియు పట్టుదలకు మా ప్రత్యేక అభినందనలు.

చైతన్యం సంకల్ప బలం మరెన్నో సంవత్సరాలు ఇలాగే విజయవంతంగా కొనసాగి, మరింత మంది పాఠకులను ఆకట్టుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

స్వీట్ సిక్స్‌టీన్‌కు శుభాకాంక్షలు! మంగళంపల్లి శ్రీనివాస్,

కొమరగిరిపట్నం



## చైతన్యం మాసపత్రిక 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామాజిక విలువలతో కూడిన సమగ్ర వార్తల సమాహారంతో ఒక మహిళా సంపాదకురాలి సారథ్యంలో గత పదిహేను సంవత్సరాలుగా నిరంతరాయంగా వెలువడుతున్న "చైతన్యం"మాస పత్రిక 15 వసంతాలు పూర్తి చేసుకుని16వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా పత్రికకు,ఆ పత్రికను ఆదరిస్తున్న పాఠకులకు మరియు సంపాదకులు, సిబ్బందికి శుభాకాంక్షలు.

- మామిడి సోమయ్య , హైదరాబాదు

సీనియర్ పాత్రికేయుడు,

రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్.



పదహారేళ్ళ చైతన్య సంకల్పబలమునకం హార్దిక శుభాకాంక్షలు.

ఎంతో ధృఢ సంకల్పం ఉంటేగాని ఇంత విజయవంతంగా పత్రిక కొనసాగదు.

మీకు మీ పత్రిక భాగస్వామికి మా అభివందన,ములు అభినందనలు. కరెంట్ రొజకీయాలు, సాహిత్యం ఆకట్టుకొనేలా మీ పత్రిక ముందుకు సాగుతున్నది. భగవంతుడు సదా మీ ప్రయత్నా,లను సఫలీకృతం చేయాలని ఆకాంక్షిస్తున్నాను.

- **Dr S. KrishnaMurti Sastry,** హైదరాబాదు

'సంకల్పం' మాసపత్రిక పదిహేను వత్సరాలు పూర్తి చేసుకుని, షోడశ వత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా,పత్రికా యాజమాన్యానికి మరియు సంపాదకీయ వర్గానికి హృదయపూర్వక అభినందనలు.



గడిచిన పుష్కర కాలానికి పైగా తెలుగు రాష్ట్రాలలో సనాతన ధర్మాన్ని మూలంగా ఉంచుకుంటూ, దాని పవిత్రతను కాపాడుతూ వస్తున్న అరుదైన ప్రచురణ 'సంకల్పం' అని మా వంటి చాలా మంది చదువరుల ప్రగాఢ అభిప్రాయం.

ఒకవైపు సనాతన ధర్మమూ, మరొక వైపు సాహితీ పుష్టి యే మూలస్తంభాలుగా, సంస్కృతిని కాపాడుకుంటూ 15 వసంతాల అద్భుత ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న 'సంకల్పం' పత్రికకు పుష్కళం గా జేజేలు.

ఈ ఆధునిక పోకడపు కాలంలో కూడా మన సనాతన సంప్రదాయాల పవిత్రతను, తెలుగు సాహితీ విలువలను నిరంతరం పోషిస్తూ, తెలుగు రాష్ట్రాల్లో ఒక విశిష్టమైన ముద్ర వేసిన సంపాదకీయ వర్గానికి హృదయపూర్వక అభినందనలు.

సమకాలీన అంశాలను జోడిస్తూనే, ఎక్కువ భాగం నిండైన ధార్మిక మరియు సాంస్కృతిక విలువలతో ప్రతి నెలా రసికులైన వారికి, సామాన్య జనానీకానికి కూడా విలువైన, ఇంకా నవీనపు జ్ఞానాన్ని అందిస్తున్న మీ సంపాదక నైపుణ్యం అభినందనీయం.

ఒక దశాబ్దానికి పైగా వాణిజ్య విలువల జోలికి వెళ్లకుండా, కేవలం ధర్మ ప్రచారం మరియు సంస్కృతి పరిరక్షణే

ధ్యేయంగా నడుస్తున్న అత్యంత అరుదైన పత్రికలలో ‘సంకల్పం’ ఒకటి. ఈ యజ్ఞాన్ని కొనసాగిస్తున్న యాజమాన్యానికి జోహార్లు. పత్రికలో ప్రచురితమౌతూన్న సింహ భాగపు వ్యాసాలు సనాతన ధర్మం యొక్క విశిష్టతను ఇంకా మన తెలుగు వారి సాహితీ శోభను, వాటి పవిత్రతను క్రమక్రమంగా పెంచుతూ తీర్చిదిద్దుతున్న మీ “సంకల్పం” నిజంగా శ్లాఘనీయం.

మన సంస్కృతిని, వైభవాన్ని నేటి తరానికి ఎంతో సులభంగా, ఆకర్షణీయంగా అందిస్తున్న ‘సంకల్పం’ పత్రిక మరెన్నో మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తున్నాము.కొన్ని ప్రబల కారణాల వల్ల పత్రికలో సమకాలీన రాజకీయ అంశాలను కొంతవరకు చేర్చడం అనివార్యమైనప్పటికీ, ప్రచురితమయ్యే విషయాల (కంటెంట్) యొక్క పవిత్ర ప్రమాణాలను మరియు విలువలను నిరంతరం కాపాడుతూ ఆ లోటును చక్కగా భర్తీ చేస్తున్నారు నిండైన ధార్మిక కంటెంట్, నిఖార్సైన సంస్కృతి పరిరక్షణ... ఈ రెండింటి కలయికే ‘సంకల్పం’ అన్న విషయం సర్వ విదితం. షోడశ వత్సరం లో అడుగు పెడుతున్న ఈవేళ, పత్రికా యాజమాన్యం మరియు రచయితల శ్రమకు, వారి అంకితభావానికి అనేక జేజేలు. మీ” సంకల్పం” నిరంతరం సాగాలి, సమాజానికి ధర్మ కాంతిని, సాహితీ శోభ ను పంచుతూ పొందాలని నిండుగా కోరుకుంటూ..

- **Malyala Venkata Satyanarayanamurty,** హైదరాబాదు

**Dear Aunty & Uncle,**

**Heartiest congratulations on Chaitanyam completing 16 wonderful years! It is truly a remarkable milestone and a reflection of your dedication, vision, and commitment. We are very happy and proud to see Chaitanyam reach this milestone. Please know that Mounika and I will always be there to support Chaitanyam in every possible way and stand with you in its continued journey and success. Wishing Chaitanyam many more years of growth, success, and meaningful impact. Congratulations once again on this wonderful achievement, and best wishes for the upcoming 16th anniversary! With lots of love and best wishes,**



**Shashank & Mounika ,** హైదరాబాదు



**As always felt very nice reading through Chaitanyam monthly magazine. Best wishes and Congratulation to the organizers for the passion and continuely hard word in bringing out monthly editions of Chaintanyam.**

- **KrishnaMohan, Virginia USA**



చైతన్యం మాసపత్రిక లోని సంపాదకీయం వ్యాసాలు చాలా చాలా అద్భుతంగా విశ్లేషణాత్మకంగా సందేశాత్మకంగా ఉన్నాయి. బెంచి మీద నుంచో మా స్కూల్ రోజు లను కళ్ళముందు నిలబెట్టింది చివరిలో ఉపాధ్యాయులు గారు తమ తప్పును విద్యార్థితెలివితేటలకు పరీక్ష గా చెప్పారు. దృతరాష్ట్ర చరిత్ర వెంకటేశ్వర పరిణయం. మన సంస్కృతి సంప్రదాయాల్లో పంచగోచి కట్టు విశిష్టత ను హృద్యంగా మనసుకి హత్తుకునేలా తెలియజేశారు రచనలు అన్నీ మళ్ళీ మళ్ళీ చదివింప చేసేటట్టుగా ఉన్నాయి. చైతన్యం మనలో నిత్య చైతన్యాన్ని కి దోహదం చేస్తుంది

- **సరస్వతి,** హైదరాబాదు



ఆధ్యాత్మిక చైతన్యానికి అద్దం పడుతున్న 'చైతన్య సంకల్ప బలం' సెప్టెంబరు సంచిక సామాజిక విలువల మాసపత్రిక ముఖచిత్రం ఎంతగానో ఆకట్టుకుంటోంది.

విఘ్నేశ్వరుని దివ్య మంగళ రూపంతో రూపుదిద్దుకున్న ఈ ముఖచిత్రం పత్రిక విశిష్టతను, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఎలుగెత్తి చాటుతోంది.

సామాజిక విలువల మాసపత్రిక" అనే ఉపశీర్షికకు తగినట్లుగా, సమాజంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే సంకల్పంతో ఈ సంచిక వెలువడినట్లు స్పష్టమవుతోంది.

గౌరవనీయ సంపాదకురాలు శ్రీమతి శాంతి మేడం గారికి హృదయపూర్వక ప్రణామాలు. ప్రతి సంచికను సమాజ హిత కోణంలో, సన్మార్గంలో నడిపించే పవిత్రమైన విధిగా భావించి ముందుకు తీసుకెళ్తున్న మీ సంపాదకీయ పరిపక్వత ప్రశంసనీయం. వినాయక చవితి శుభవేళ, సమాజానికి ఆధ్యాత్మిక, నైతిక చేతనను అందించేలా సెప్టెంబరు సంచికను అత్యంత ఆధ్యాత్మిక శోభతో మీ పర్యవేక్షణలో తీసుకురావడం అభినందనీయం.

విఘ్ననాశకుడైన ఆ లంబోధరుని కృపాకటాక్షాలతో 'చైతన్య సంకల్ప బలం' పత్రిక మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిరంతరం సామాజిక విలువల పరిరక్షణలో ముందుండాలని ఆకాంక్షిస్తున్నాను.

సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణే ధ్యేయంగా వెలువడుతున్న 'చైతన్యం' మాసపత్రిక

ఆగస్టు 2026 సంచిక అలరించే వ్యాసాలతో, ఆలోచింపజేసే విషయాలతో ఎంతో శోభస్కరంగా రూపుదిద్దుకుంది. ముఖ్యంగా వ్యాసకర్త పాలకుర్తి రామమూర్తి గారు భారతంలోని ఉద్యోగ పర్వం నుండి తిక్కన గారి పద్యాన్ని ఉటంకిస్తూ, కృష్ణుని వద్దకు వెళ్లిన దుర్యోధన-అర్జునుల వైఖరిని విశ్లేషించిన తీరు ఎంతో నూతనంగా, ప్రాంజలంగా ఉంది. స్థానం కంటే సంస్కారం, అహంకారం కన్నా వినయమే మనిషి వ్యక్తిత్వాన్ని ఉన్నతీకరిస్తాయనే సార్వకాలిక సత్యాన్ని వ్యాసకర్త జీవిత సత్యాలకు అన్వయిస్తూ నడిపిన తీరు అత్యంత ప్రభావవంతంగా ఉంది.

డా. మాదిరాజు బ్రహ్మానంద రావు గారి కాశీమజిలీ కథలు ఆద్యంతం జానపద కథానిక శైలిలో సాగిన ఈ రచన పాఠకులను ఉత్కంఠభరితమైన కథా ప్రవాహంలోకి తీసుకెళ్తుంది. మంత్ర తంత్రాలు, విమానాల తయారీ, మిత్రుల సాహసాలను సరళమైన భాషలో వివరిస్తూ, ప్రతి ఘట్టంలోనూ ఆసక్తిని రేకెత్తించే రీతిలో కథను నడిపిన తీరు ప్రశంసనీయం.

శ్రీ ఎర్రబెల్లి రామారావు గారు సుభాషితాలు తో లోకానుభవాన్ని, జీవిత సూత్రాలను క్లుప్తమైన, సూటియైన భాషలో అందించారు. మానవ సంబంధాలు, మనశ్శాంతి, సమాజంలో రావలసిన మార్పులపై అందించిన వాక్యాలు పాఠకుల్లో అంతర్మథనాన్ని రేకెత్తిస్తాయి

పత్రికను అత్యంత ప్రామాణికంగా, వ్యాకరణం మరియు అచ్చు తప్పులు తక్కువగా ఉండేలా ఎంతో శ్రద్ధతో తీర్చిదిద్దుతూ మంచి ప్రమాణాలతో నడుపుతున్న వ్యవస్థాపక సంపాదకురాలు మాతోటి సహభావన నివాసితురాలు మా అక్క శ్రీమతి తీగవరపు శాంతి గారికి నా హృదయపూర్వక అభినందనలు.

అలాగే, ఈ ఆగస్టు 2026 సంచికలోని 45వ పేజీలో పాఠకుల స్పందన శీర్షిక కింద నా యొక్క వ్యాఖ్యానాన్ని ప్రచురించి ప్రోత్సహించినందుకు పత్రికా యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

వర్తమాన వార్తా విశేషాలు, జాతీయ-అంతర్జాతీయ పరిణామాలు, సాంస్కృతిక విశేషాలు మరియు ఆధ్యాత్మిక వ్యాసాల సమ్మేళనంగా వెలువడిన ఈ సంచిక పాఠకులకు ఎంతో విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తుంది. మీ అకుంఠిత ప్రయాణానికి, సంపాదకీయ బృందానికి చవితి పర్వదిన శుభాకాంక్షలు!

- శౌంఠి శివకుమార్, హైదరాబాదు



చైతన్యం , సంకల్ప బలం సెప్టెంబర్ పత్రికను 52 పేజీలతో వెలువరించిన శ్రీమతి తీగవరపు శాంతి గారికి అభినందనలు. రాష్ట్ర స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు విషయ సేకరణ చేసి పాఠకులకు అందించి వైవిధ్య సంపుటి అనే ఖ్యాతి పత్రిక యాజమాన్యానికే దక్కింది. దేశ రాజకీయ, ఆర్థిక , సామాజిక, సాంస్కృతిక, విజ్ఞాన, సాహిత్య, విమర్శనాత్మక విశ్లేషణలతో పత్రికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంలో శాంతి గారు చూపిస్తున్న శ్రద్ధ, దీక్ష అంత సులువైన విషయం కాదు.

కర్మన్ ఘాట్ దేవాలయం గురించి మరియు ధృతరాష్ట్ర ప్రేమ ఏమిటో తెలిపిన వ్యాసకర్తలకు హృదయపూర్వక అభివాదములు తెలియ జేసుకుంటున్నాను.

-- ఘంటసాల నాగేంద్ర ప్రసాద్, హైదరాబాదు

చైతన్యం మాస పత్రిక చాలా చాలా బాగుంది.అన్ని విషయాలు కవర్ చేస్తున్నారు. మంగళం పల్లి బాలమురళి కృష్ణ గారి గురించి చాలా బాగా రాశారు. ఇంకా చెప్పాలి అంటే చాలా ఉంటాయి. కానీ నాకు అంత ల రాదు. నేను,శాంతి చిన్న నాటి ఫ్రెండ్స్.అయినా ఎప్పుడు గుర్తు ఉంచుకుని పత్రిక పంపుతుంది. మేమిద్దరం కలిసి తూర్పుగోదావరి జిల్లాలోని అనాతవరం లో xth క్లాస్ చదువుకున్నాం.

బై శాంతి

- వడ్లమాని సన్యాసి సుబ్బలక్ష్మి

Shanthi gaaru hearty congratulations!

You are doing a Great job...

మ్యాగజైన్ తో బిజీగా ఉంటూ కూడా, మంచిగా అందరినీ కలుపుకుంటూ పోతూ, పాటలు పాడించడం, ఎంకరేజ్ చెయ్యడం, సంవత్సరంలో వచ్చే అన్ని అకేషన్స్ కూ మీరు ఏదో ఒక స్పెషల్ ప్రోగ్రామ్ చేస్తూనే ఉన్నారు.

Finally i can say only one word- Hatsoff to your commitment and dedication. Encouraging and givinig opportunity to so many people.

- D. Vaishali, Hyderabad



పాఠకులకు నమస్కారం ...నా పేరు శకుంతల.."చైతన్యం సంకల్పబలం" అనే ఈ మాసపత్రిక అన్ని వర్గాల పాఠకులను ఆకట్టుకునేలా వివిధ అంశాలను ఎంతో చక్కగా అందిస్తోంది. రాజకీయాలు, ఆధ్యాత్మికత, సాహిత్యం, కవితలు, ప్రముఖులతో ఇంటర్వ్యూలు, సామాజిక అంశాలు ఇలా ఎన్నో విషయాలను ఒకే వేదికపై పరిచయం చేయడం అభినందనీయం.

విషయ వైవిధ్యంతో పాటు, ప్రతి కథనంలోనూ విలువైన సమాచారం, ఆలోచింపజేసే అంశాలు ఉండటం ఈ పత్రిక ప్రత్యేకత. జ్ఞానాన్ని, సాహిత్యాన్ని, వినోదాన్ని సమపాళ్లలో అందిస్తూ పాఠకులకు ఒక మంచి అనుభూతిని కలిగిస్తోంది.

ఇలాంటి మంచి పత్రికను అందిస్తున్న సంపాదక వర్గానికి హృదయపూర్వక అభినందనలు. మరెన్నో మంచి సంచికలతో ఈ పత్రిక మరింత ఆదరణ పొందాలని కోరుకుంటున్నాను.

- శకుంతల, హైదరాబాదు





ప్రతి నెల పాఠకులకు తాజా సమాచారాన్ని అందించాలనే ఉద్దేశంతో వెలువడుతున్న 'చైతన్యం' లో ఆధ్యాత్మికం, రాష్ట్ర రాజకీయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, జాతీయ-అంతర్జాతీయ పరిణామాలు వంటి విభిన్న అంశాలకు చోటు కల్పిస్తున్నారు. ఒకే తరహా అంశాలకు పరిమితం కాకుండా, సమాజంలో జరుగుతున్న ముఖ్యమైన పరిణామాలను ఒకచోట అందించడం ఈ మ్యాగజైన్ ప్రత్యేకతగా చెప్పవచ్చు.

ఈ నెలవారీ మ్యాగజైన్ ఆధ్యాత్మికతతో ప్రారంభమై, రాష్ట్ర వార్తలు, రాజకీయ పరిణామాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అంతర్జాతీయ సంఘటనల వరకు విస్తరించిన విభిన్న కంటెంట్‌ను అందిస్తోంది.

15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా మ్యాగజైన్‌కు మరియు దాని బృందానికి శుభాకాంక్షలు. రాబోయే సంవత్సరాల్లో కూడా ఇదే నిబద్ధత, నాణ్యత మరియు పాఠకాదరణతో మరెన్నో మైలురాళ్లను చేరుకుంటూ, 25, 50 సంవత్సరాల వంటి మరిన్ని వార్షికోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

- పి.ఎస్. లక్ష్మి, హైదరాబాదు

'సంకల్పం' మాసపత్రిక పదిహేను వత్సరాలు పూర్తి చేసుకుని, షోడశ వత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా, పత్రికా యాజమాన్యానికి మరియు సంపాదకీయ వర్గానికి హృదయపూర్వక అభినందనలుతెలుపుతున్నారు సీనియర్ పాత్రికేయులు శ్రీ నడింపల్లి సీతారామరాజు గారు.

I am Venkateswara Rao from Hyderabad. I regularly read chaitanyam patrika.

It is very interesting to read regularly and eagerly wait for the forthcoming edition.

I like it very much for the following reasons



1. Pure and simple telugu language. 2. Strong and world wise precise information.

3. Fair and neutral news without leaning towards any political party. 4. Clean layout and well organised with clear headings and beautiful photos. I heartfully congratulate Prasad garu and shanthi garu for promoting this patrika and maintaining its quality and timely publications. On the occasion of the sixteenth anniversary (sweet Sixteen), i heartfully congratulate them with best wishes to make it more wonderful graceful and awesome patrika in future editions.

Thanks for giving me oppertunity to write few words about your paper

## V. Venkateswararao, హైదరాబాదు

Good morning andi!

I am very much impressed by "చైతన్యం" monthly paper/magazine. All current events are summarized in it. It mentions the sanatana dharma achara paddhatulu also. Especially the "Subhashitam" enlightened me. I enjoy reading the 'Kasimajali Kathalu". It contains variety information.

"చైతన్యం పాఠకులను చైతన్యవంతులను చేస్తుంది."

## చెరుకుమిల్లి Durga, Seattle, USA



16వ వసంతంలోకి అడుగిడుతున్న చైతన్యం– సంకల్ప బలంతో సాగిన పత్రికకు శుభాకాంక్షలు

గడచిన 15 సంవత్సరాలుగా నిరంతరాయంగా, ఉన్నత విలువలతో చైతన్యం - సంకల్ప బలం మాసపత్రికను నడిపిస్తూ, నేడు విజయవంతంగా 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభవేళ గౌరవ సంపాదకులకు తిగవరపు శాంతి (రత్నం) మేడం గారికి శుభాభినందనలు

ఒక పత్రికను దశాబ్దన్నర పైగా విజయపథంలో నడిపించడం వెనుక మీ అకుంఠిత దీక్ష, అంకితభావం మరియు తిరుగులేని "సంకల్ప బలం" దాగి ఉన్నాయి. సమాజంలో చైతన్యాన్ని రగిలిస్తూ, ఆలోచనలను రేకెత్తిస్తూ మీరు సాధించిన ఈ విజయం అభినందనీయం. ఈ 16వ వార్షికోత్సవం సందర్భంగా మీకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో 'చైతన్యం- సంకల్ప బలం' పత్రిక మరిన్ని శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను మేడం

## Prashant (Hyderabad)

రజితోత్సవ వేడుకలకు పరుగులు తీస్తున్న చైతన్యం --సంకల్పబలం మాసపత్రిక

"చైతన్యం _సంకల్పబలం" మాస పత్రిక శ్రీమతి శాంతి ప్రసాదుల మనోసంకల్పంతో రూపు దిద్దుకున్న సంతానం గానే చెప్పాలి. నిజం గా వారి సంతానాన్ని పెంచడం విషయంలో ఏం కష్టాలు పడ్డారో ! ఎం జాగ్రత్తలు తీసుకుంటారో ఎవరికీ తెలియదు.కానీ ఈ పత్రిక పుట్టుక నుండి అనేక కష్టాలు పడుతూ, ఎలా ముందుకు కొనసాగించాలో తెలియక పసిపిల్ల కన్నా ఎక్కువ జాగ్రత్తలు ఈ "మాసపత్రిక" కు తీసుకుంటూ పెంచడం జరిగింది. వీరి ప్రధాన లక్ష్యం భారత దేశంలోని తెలుగు ప్రజల అందరి చేతులలోనూ ఇంచు మించు ఈ పత్రిక ఉండాలన్నది వారి మనో సంకల్పం గా కనిపి స్తోంది. ఈ దంపతులు తమ "చైతన్యం

సంకల్పబలం” పత్రికను జాగర్త గా అభివృద్ధి పథంలో నడిచే విధంగా పెంచుతూ పత్రిక విస్తరణకు తగిన విధంగా శ్రమిస్తూ తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్న పట్టుదలతో ముందడుగు వేస్తూన్నారు. సాధారణంగా “పత్రిక “చదివే వారందరి కీ ఎక్కువ లోకజ్ఞానం అందించేది గా ఉండాలి. ఈ పత్రికలో అందించే రచనలు పాఠకులకు జ్ఞానము తోపాటు పెద్దల పట్ల గౌరవ మర్యాదలు, వినయ విధేయతలు, వంటి మంచి లక్షణములు ఈ పత్రిక చదివే వారిలో పెంపొందించాలన్న తపనతో పత్రిక ను నడపడం జరుగుతుంది . కన్న తల్లి తండ్రులు తీసుకునే జాగ్రత్తలు అన్నీ ఈ దంపతులు తీసుకొని పత్రిక అందరి మన్ననలు పొందే విధంగా రూపు దిద్దుకుని ముందడుగు వేస్తూ ఇంతవరకూ విజయవంతంగా 15 సంవత్సరముల వయస్సు పూర్తి చేసుకుని రజితోత్సవ (25 సం.రం.ల) వేడుకలకు వేగంగా పరుగులు తీస్తోంది.ఈ పత్రిక కేవలం ఎదో ఒక వర్గాన్ని తృప్తి పరిచే విధంగా దృష్టిలో పెట్టుకుని రూపొందించినది కాదు.అన్ని వర్గాల వారినీ దృష్టిలో ఉంచుకుని ఈ పత్రిక రూపొందించ



బడినది.ఉదా//- పిల్లలకు- నీతి కథలు. విద్యా ర్థులకు జ్ఞానాన్ని పెంచే కథల రూపంలోఉండే అనేక విజ్ఞానదాయక విషయాలు. సమస్యాపూరణములు ,పెద్దలతోపాటు అన్ని వయస్సుల వారికి రామాయణ, భారత,భాగవతాలు మరియు వివిధ పురాణాలు, ఉపనిషత్తులు మొదలైన అనేక విషయాలు ఒక్కసారిగా కాకుండా మెల్ల మెల్లగా అందించి అందరిలో మార్పు తీసుకు రావాలన్నది వీరి మనో సంకల్పం.. ఈ పత్రిక చదివిన వారిని జ్నానవంతులుగా తీర్చి దిద్దాలన్న మనోసంకల్పంతో ముందడుగు వేయడం జరుగుతోంది . అయితే కొంతమంది మనుష్యులలో ఉండే స్వార్థపూరిత లక్షణాలు తొలగించి అందరినీ మంచి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలవన్న దృఢ సంకల్పం తో ఆదంపతులు వారి వయస్సు, ఆరోగ్యం లెక్క చేయకుండా ఇరవైనాలుగు గంటలూ “చైతన్యం సంకల్పబలం” (అందరిలోనూ మంచి చైతన్యం తీసుకువచ్చి మంచి సంకల్పబలం తో ముందడుగు వేస్తూ మన భారతీయుల పూర్వ వైభవాన్ని తిరిగి వెలుగులోకి తేవాలన్న శుభ సంకల్పంతో ఈ పత్రిక రూపొందించుట జరిగింది.) పత్రిక అభివృద్ధికి ఈ దంపతులు నిరంతరం శ్రమించడం జరుగుతోంది.గతంలో ఇతర దేశీయులు మన దేశానికి వచ్చి “నలందా” మొదలైన విశ్వవిద్యాలయాలలో ముఖ్యంగా వేదవిద్య అభ్యసించి తిరిగి వారి దేశానికి వెళ్ళే వారు.ఇప్పుడు మనవారి లో కొంతమంది ఇతరదేశాలకు వెళ్ళి విద్య నేర్చుకుని ఇంచు మించు గా చాలా మంది అక్కడే ఉద్యోగాలు చేస్తున్నారు.ఈవిధానం అంతా పూర్తిగా మారాలని, పూర్వం రోజులు తిరిగి రావాలన్నది వీరి మనో సంకల్పంగా నేను భావిస్తున్నాను. కృషి తో మానవుడు సాధించలేనిది ఏదీలేదు.. మంచి సంకల్ప బలంతో ఏ పని అయినా నెరవేరు తుందన్న నమ్మకం కలిగి ఉండాలి. ఎందువల్లనంటే మానవుడు ఆశాజీవి గాన “ చైతన్యం సంకల్పబలం” తో ముందడుగు వేస్తున్నారు.నిజంగా మన దేశంలో జ్ఞానాన్ని పెంపొందించే పత్రికల కన్నా ప్రజలకు అజ్ఞానాన్ని బోధించే పత్రికలు ఎక్కువగా ఉన్నాయనే చెప్పాలి. అటువంటి పత్రికలను దూరం చేయగల శక్తి ఈ చైతన్యం సంకల్పబలం కు పరమాత్మ కల్పించాలని కోరుకుంటూ ..... ఈ పత్రిక నిర్వహించే శక్తి యుక్తులు, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు, భగవంతుడు మీ దంపతులకు కలుగజేయాలని కోరుకుంటూ........

చైతన్యం మాసపత్రిక 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

- **Mudumbai Venkatacharyulu, Penugonda**

గౌరవనీయులైన సంపాదకురాలు శ్రీమతి శాంతి గారికి,



చైతన్యం మాసపత్రిక 16వ వార్షికోత్సవం సందర్భంగా మీకు, మీ సంపాదక బృందానికి, రచయితలకు మరియు పాఠకులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

గత 16 సంవత్సరాలుగా చైతన్యం మాసపత్రికను అంకితభావంతో కొనసాగిస్తూ, సాహిత్యం, సమాజం మరియు ప్రజా చైతన్యానికి మీరు అందిస్తున్న సేవలు అభినందనీయం. మంచి ఆలోచనలకు, విలువైన రచనలకు వేదికగా నిలుస్తున్న ఈ పత్రిక మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను. చైతన్యం మరెన్నో సంవత్సరాలు విజయవంతంగా కొనసాగుతూ, పాఠకులకు స్ఫూర్తినిస్తూ, సమాజానికి మరింత ఉపయోగకరమైన సేవలు అందించాలని కోరుకుంటున్నాను.

మీకు 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ఆప్యాయతతో,

- కొలను గణేష్ (KOGA), హైదరాబాదు



'చైతన్యం సంకల్పబలం ' మాస పత్రిక 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగు పెడుతుండడం నాకు చాల సంతోషంగా ఉంది.

ఈ మాస పత్రిక ఎడిటర్ శ్రీమతి తీగవరపు శాంతి గారి ప్రతిభ వెలకట్టలేను. అంతా అద్భుతంగా పత్రిక నడుపుతారు. పత్రిక యొక్క ముఖ చిత్రాలను సాంప్రదాయబద్ధంగా వేస్తారు. ఉదాహరణకి గణేష్ నవరాత్రికి, గణేష్ ప్రతిమ, మన జాతీయ పండుగకి జాతీయ జెండా ఫోటో, దేశ నాయకుల ఫోటోలు, గాయనీ గాయకుల ఫోటోలు అన్నీ అద్భుతంగా చిత్రీకరిస్తారు, రాఖీ పండుగ విశిష్టతను అద్భుతంగా వివరించారు. పత్రికలో అన్ని అంశాలు అద్భుతంగా ఉంటాయి. మీ పత్రిక దినదినాభివృద్ధి కావాలని కోరుకుంటూ .మీ అభిమాని

- శేషు, హైదరాబాదు

చైతన్యం సంకల్ప బలం - 15 వసంతాల ఘనవిజయం

మన పత్రిక (నా "తల్లి") "చైతన్యం సంకల్ప బలం" 15 వసంతాలు పూర్తి చేసుకుని 16 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు. పత్రిక 15 వసంతాలు పూర్తి చేసుకుని 16 వ వసంతంలోకి అడుగు పెట్టడం అంటే మామూలు విషయం కాదు, ఇది ఘనవిజయం అనే చెప్పాలి. అందుకు నాకు ఒక తెలుగు పద్యం గుర్తుకు వస్తుంది



**ప్రారంభింపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రస్తులై**

**ప్రారంభించి పరిత్యజింతురు విఘ్నాయత్తులై మధ్యముల్**

**ధీరుల్ విఘ్న నిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై**

**ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ బ్రహ్మాదులైనన్ సురల్**

మన పత్రిక "చైతన్యం సంకల్ప బలం" పరివార్ కు హృదయపూర్వక అభినందనలు. ఈశ్వరుని సంకల్పంతో ఇంకా ఎన్నో వసంతాలు చూడాలని, నాలో కూడా సంకల్ప బలం పెరిగి ధైర్యంగా నా భావాలను అందరితో పంచుకుంటూ నేను కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగిపోవాలని ఆశిస్తూ ఆకాంక్షిస్తూ.

- **Rama Somayajula,** విశాఖపట్నం



1. The Sampadakiyam and varthaa Viseshalu are excellent as it has touched the core of what is happening in the world especially taking in view the present days social media diverted news and even some of the popular news channels all over the world giving deviated news. I mean to say, it is excellent representation of current affairs.
2. Subhashitalu interesting as they conveyed important messages to follow.
3. Me, being student of Andhra University, immensely plesed to know many unknown aspects of the development of Andhra University during the past hundred years through the well composed article.
4. This magazine is becoming more and more interesting and I advise more more to read.

- **MLN Murty,** Mumbai



Wanted to congratulate you on 16 years anniversary

- **Akunuri sarada,**

Houston, Texas, USA



చైతన్యం – సంకల్పబలం నుండి సామాజిక బలం వరకూ...

2010లో విజయదశమి పర్వదినాన ప్రారంభమైన ఈ మాసపత్రిక నిజంగానే విజయతీరాలను చేరుకుంటూ, చైతన్యకాంతులను విరజిమ్ముతూ విజయశిఖరాల వైపు పైపైకి పయనిస్తోంది. అందుకు ప్రధాన కారణం శ్రీమతి తీగవరపు శాంతి గారి సంకల్పబలమే అనడం ఏమాత్రమూ అతిశయోక్తి కాదు. 16 సంవత్సరాల క్రితం ప్రారంభమైన "చైతన్యం – సంకల్పబలం" మాసపత్రిక నేడు 15వ సంపుటి, 12వ సంచికతో 16 సంవత్సరాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవడం అంటే... ఇది కేవలం ఒక పత్రిక సాధించిన విజయం మాత్రమే కాదు; ఒక మహిళా సంపాదకురాలి పోరాటానికి, కృషికి, అచంచలమైన సంకల్పబలానికి నిలువెత్తు నిదర్శనం. సెప్టెంబర్ 2026 సంచికను చదివితే ఈ మాటలు అక్షరసత్యాలనిపిస్తాయి. ఈ చైతన్యం – సంకల్పబలం మాసపత్రిక నవరసభరితమైన సాహితీ వేదికగా అలరించిందని చెప్పాలి. ఇందులోని విషయ వైవిధ్యం నిజంగా అద్భుతం. సంపాదకీయంలో విద్యావ్యవస్థ, కృత్రిమ మేధ (AI) గురువులపై చేసిన విశ్లేషణ ఆలోచింపజేస్తుంది. వార్తా విశేషాల్లో నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులు, లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి గారి పర్యటన, తెలంగాణను సెమీకండక్టర్ హబ్‌గా మార్చే ప్రయత్నాలు, 48 మంది జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతల్లో ముగ్గురు తెలుగువారు ఉండటం వంటి సమకాలీన అంశాలను పక్కాగా అందించారు. అలాగే జర్నలిస్టుల సమస్యలపై జంతర్‌మంతర్‌లో జరిగిన ధర్నా, బోధ్‌గయ జాతీయ కౌన్సిల్ వంటి అంశాలు పత్రికకు ప్రత్యేకతను చేకూర్చాయి. 16 ఏళ్లుగా పత్రికకు రచనలు అందిస్తున్న కొత్త రామానందం గారి 90వ జయంతి విశేషాలు, కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయ 900 ఏళ్ల చరిత్ర, కాశీమజిలీ కథలు, ధృతరాష్ట్రుడు, సుభాషితాలు వంటి ఆధ్యాత్మిక, సాహిత్య శీర్షికలు పత్రికకు మరింత వన్నె తెచ్చాయి. మరో ముఖ్యమైన విషయం —ప్రకటనలు. ఒక స్వతంత్ర పత్రిక 16 ఏళ్లపాటు నిరంతరంగా కొనసాగాలంటే ప్రకటనకర్తల సహకారం ఎంతో అవసరం. ఈ సంచికలో చోటుచేసుకున్న విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల ప్రకటనలను చూస్తుంటే *"చైతన్యం – సంకల్పబలం"*పై వారికి ఉన్న విశ్వాసం, నమ్మకం ఎంత బలమైనవో అర్థమవుతుంది. ఇవి కేవలం ప్రకటనలు మాత్రమే కావు; చైతన్యం సాధించుకున్న విశ్వసనీయతకు గుర్తులు. అందుకు సహకరిస్తున్న ప్రకటనకర్తలందరికీ కూడా హృదయపూర్వక అభినందనలు. ఎన్నో కష్టాలను, ఆటుపోట్లను అధిగమించి పత్రికను ఈ స్థాయికి తీసుకువచ్చిన శాంతి మేడం గారికి నా హృదయపూర్వక నమస్కారాలు. "చైతన్యం – సంకల్పబలం" మరెన్నో సంవత్సరాలు తెలుగు ప్రజల గుండెల్లో చైతన్యాన్ని నింపుతూ, సమాజంలో స్ఫూర్తిని రగిలిస్తూ ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను. చైతన్యం – సంకల్పబలం ఇలాగే మరెన్నో వసంతాలు వర్ధిల్లాలి! ఆకాంక్షిస్తూ.....

- **చివటం సుబ్బారావు**,పెనుగొండ (రిటైర్డ్ ఆర్మీ/ నటుడు /గాయకుడు/రచయిత)

నా చిన్ననాటి స్నేహితురాలు *తీగవరపు శాంతి* గత 15 సంవత్సరాలుగా "చైతన్యం" అనే స్వంత పత్రికను విజయవంతంగా ప్రచురిస్తూ వస్తుండటం నాకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది.

"చైతన్యం" ఒక ప్రత్యేకమైన పత్రిక. భారతీయ *సంస్కృతి, సంప్రదాయాలు, విలువలు, వారసత్వం మరియు మన జీవన విధానంలో వాటి ప్రాధాన్యత* వంటి అనేక అంశాలను ఈ పత్రికలో అందంగా పరిచయం చేస్తుంది. అంతేకాకుండా ప్రముఖ పుస్తకాల నుంచి ఆసక్తికరమైన అంశాలు, విశేషాలను అందించడంతో పాటు, ప్రముఖ వ్యక్తులతో చేసిన విలువైన ఇంటర్వ్యూలను కూడా పాఠకులకు అందిస్తోంది. ఒక పత్రికను ప్రారంభించి, దానిని 15 సంవత్సరాల పాటు నిరంతరంగా కొనసాగించడం నిజంగా గొప్ప విజయమే.



“చైతన్యం” తనదైన ప్రత్యేకతను కలిగి ఉన్న, ఒక ప్రత్యేకమైన పత్రిక అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. శాంతికి ఉన్న *ఆసక్తి, అంకితభావం, సృజనాత్మకత, పట్టుదల ఈ 15 సంవత్సరాల ప్రయాణంలో స్పష్టంగా కనిపిస్తాయి. చిన్ననాటి నుంచి నాకు పరిచయమైన నా స్నేహితురాలు తన అభిరుచిని ఒక అద్భుతమైన ప్రయాణంగా మలుచుకుని, ఇంతకాలం “చైతన్యం”ను విజయవంతంగా కొనసాగించడం చూసి నాకు ఎంతో గర్వంగా ఉంది. *శాంతి, నీ ఈ అద్భుతమైన 15 సంవత్సరాల ప్రయాణానికి హృదయపూర్వక అభినందనలు! చైతన్యం” మరెన్నో సంవత్సరాలు కొనసాగుతూ, మన భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతూ, పాఠకులకు జ్ఞానాన్ని, స్ఫూర్తిని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.
*నా చిన్ననాటి స్నేహితురాలిగా నిన్ను చూసి ఎంతో గర్విస్తున్నాను!*

- **శాంతి సాగర్**.. హైదరాబాదు



నా చిన్న నాటి స్నేహితురాలు శాంతి చైతన్యం సంకల్ప బలం పత్రిక 16 వ సంవత్సరంలో అడుగిడు తున్న సందర్భంగా మా హృదయ పూర్వక అభినందనలు.చక్కటి సంపాదకీయం.కథలు .కవితలు.ప్రముఖుల పరిచయాలతో పత్రిక నిర్వహించడంలో మీ దంపతుల కృషి.సంకల్పం యెంత బలమైనవో అవగత మౌతోంది.యిట్లాగే మీ కృషి కలకాలం కొనసాగాలని మనసారా కోరుకుంటూ అభినందనలతో

**భానుమతి** , హైదరాబాదు

**కొందరు పాఠకులు ఇంగ్లీష్ లో పంపారు వారి అభిప్రాయం. నేను పత్రిక పంపిన వెంటనే చూసాం, చదివాము, బావుంది, చాలా బావుంది అంటూ ఉంటారు. ఇలా ఇంగ్లీష్ లో పంపిన వారినందరిని ఫోన్ చేసి అడిగాను. నిజంగా మీరు పత్రిక చదువుతున్నారా? లేదంటే నేను అడిగాను కదా! అని మొహమాట పడి పంపుతున్నారా? నేను ఏమీ అనుకోను అని. అయ్యో .. నిజంగా మేము పత్రిక చదువుతున్నాం అన్నారు. మరి ఇంగ్లీష్ లో రాస్తే ఎలాగా? తెలుగు పత్రిక కదా! అన్నాను. అప్పుడు దాదాపు అందరి అభిప్రాయం. ఒక్కలాగే ఉంది. మా అభిప్రాయం తెలుగులో రాయాలంటే అంటే పర్ఫెక్ట్ వర్డ్స్ రావు. అలా అని మేము చదవడం లేదు అనుకోకండి అన్నారు. నేను చాల నిర్మొహమాటంగా అడిగా. మీరు చదవకపోతే నేను ఏమీ అనుకోను, పంపను. ఇబ్బంది పెట్టను అని. అలా అనద్దు మాకు పంపండి, మేము చదువుతున్నాం అన్న తర్వాత, కొందరివి ఇంగ్లీష్ లో వేయడం జరిగింది. అందరూ అర్థం చేసుకుంటారని తలుస్తాను --**
**వచ్చేసారి తప్పకుండా తెలుగులోనే వ్రాస్తారు కదూ ?**

**- ఎడిటర్**

# వార్తా విశేషాలు

## ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు



బ్రిక్స్ దేశాల ఉమ్మడి సంకల్పానికి న్యూఢిల్లీ డిక్లరేషన్ స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. భారత్ అధ్యక్షతన న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు తొలిరోజు సమావేశం ముగింపులో సభ్య దేశాలు న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఏకగ్రీవంగా ఆమోదించాయి. భారత్ మండపంలో జరిగిన సమావేశంలో డిక్లరేషన్‌ను ఆమోదించాలని ప్రధానమంత్రి ప్రతిపాదించారు. డిక్లరేషన్‌లో తీసుకున్న నిర్ణయాలను కార్యరూపంలోకి తీసుకురావడం సభ్య దేశాల ఉమ్మడి బాధ్యత అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. మారుతున్న ప్రపంచాన్ని పాతకాలపు సంస్థలతో నడిపించలేమని నేటి చర్చలు స్పష్టం చేశాయని అన్నారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సంక్షోభాలను సమష్టిగా




ఎదుర్కొనేందుకు బ్రిక్స్ దేశాలు మరింత సమన్వయంతో పనిచేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలు




పునిచ్చారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. మహమ్మారులు, వాతావరణ విపత్తులు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు ఏ ఒక్క ప్రాంతానికే పరిమితం కావని ఆయన అన్నారు.



బ్రిక్స్ దేశాల సమూహం మాత్రమే కాదని, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను అందించే వ్యవస్థగా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.న్యూఢిల్లీలో రెండు రోజులుగా జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు నిన్నటితో ముగిసింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ.. సదస్సులో ఆమోదించిన న్యూఢిల్లీ ప్రకటన ఉమ్మడి దృక్పథం, భవిష్యత్ సహకారానికి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




. ఈ ఏడాది బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సుకు నేతృత్వం వహించిన భారత్.. గత శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు ఢిల్లీలోని భారత మండపంలో శిఖరాగ్ర

సదస్సును విజయవంతంగా నిర్వహించింది. అయితే..వచ్చే ఏడాది బ్రిక్స్ సదస్సుకు.. సభ్య దేశం చైనా నేతృత్వం వహించనుంది. ఈ నేపథ్యంలో బ్రిక్స్ చైర్మన్ షిప్ బాధ్యతలను భారతదేశం చైనాకు బదలాయించింది. భారత్ మండపంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ముగిసిన తర్వాత.. చైర్మన్ షిప్ బాధ్యతలను చైనా స్వీకరించింది.




. ఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సులో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రపంచ దేశాల అగ్రనేతల మధ్య భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఉన్న ఆదరణ మరోసారి స్పష్టమైంది. బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొన్న పలువురు విదేశీ ప్రతినిధులు.. ప్రధాని మోదీతో ఫోటో దిగేందుకు ఉత్సాహం చూపించారు. సదస్సు ప్రాంగణంలో ప్రధాని మోదీ నడుచుకుంటూ వస్తుండగా ఆయన వద్దకు చేరి.. 'సర్, ప్లీజ్.. మేం మీతో ఒక ఫోటో దిగొచ్చా?' అని అడిగారు. దానికి ప్రధాని చిరునవ్వుతో 'ఎస్.. కచ్చితంగా' అంటూ వారితో ఫోటో దిగారు. అనంతరం.. ప్రధాని మోదీతో ఫోటో దిగుతున్న సమయంలో మహిళా ప్రతినిధులు స్పందిస్తూ.. 'మీతో ఫోటో దిగే అవకాశం రావడం నిజంగా మా అదృష్టం' అని అన్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.






. బ్రిక్స్ దేశాలు ప్రపంచ జనాభాలో సుమారు 50శాతానికి ప్రాతినిధ్యం వహిస్తూ..40శాతం జీడిపిని కలిగి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ దేశాలు ఆవిష్కరణలకు, పరిష్కారాలకు ముఖ్యకేంద్రాలుగా ఉన్నాయన్నారు. ఢిల్లీలోని భారతమండపంలో జరుగుతోన్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో



మాట్లాడుతూ..ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితులు ఉన్నప్పటికీ భారత్ వృద్ధి, స్థిరత్వం కు నమ్మకమైన కేంద్రంగా ఉందన్నారు. బ్రిక్స్ దేశాల కూటమి గ్లోబల్ సౌత్ 'నియమాలను రూపొందించేదిగా మారాలని, విశేషాధికారాల వ్యవస్థలో భాగస్వామ్య వేదికగా ఉండాలన్నారు.

ఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో.. ప్రతిష్టాత్మక జాతీయ హస్తకళా ప్రదర్శనశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ప్రదర్శన శాలలో ప్రత్యేకంగా బ్రిక్స్ బజార్‌ను ఏర్పాటు చేశారు. బ్రిక్స్ భాగస్వామ్య దేశాలైన బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా సహా పలు దేశాలకు చెందిన స్టాళ్లను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఆయా స్టాళ్లలో భాగస్వామ్య దేశాలకు చెందిన హస్తకళలు, వస్త్రాలు, సాంప్రదాయ గృహాలంకరణ వస్తువులను ప్రదర్శించారు.



ప్రపంచ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ స్టాళ్లను బ్రిక్స్ సదస్సుకు విచ్చేసిన పలువురు ప్రముఖులు సందర్శిస్తున్నారు. భారతీయ హస్తకళా నైపుణ్యాన్ని చూసి వారు అచ్చెరువొందుతున్నారు. కొందరు ఆయా వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.



### ఏ దేశానికీ వ్యతిరేకం కాదు.. సమ్మిళిత ప్రపంచ పాలనా వ్యవస్థే బ్రిక్స్ లక్ష్యం: మోదీ

బ్రిక్స్ కూటమి ఏ దేశానికీ, ఏ ప్రాంతీయ వ్యవస్థకూ వ్యతిరేకం కాదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఐరాస భద్రతా మండలిలో



సంస్కరణలు తక్షణం చేపట్టాలని, గ్లోబల్ సౌత్ దేశాలు అంతర్జాతీయ నిబంధనలను అనుసరించడమే కాకుండా వాటి రూపకల్పనలోనూ కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సముద్ర నావికుల భద్రత కోసం బ్రిక్స్ దేశాల మధ్య ఉమ్మడి నెట్‌వర్క్ ఏర్పాటును ప్రతిపాదించారు.




ఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు విచ్చేసిన పలు దేశాల అధ్యక్షులు, ప్రధాన మంత్రులు, ప్రతినిధులకు చవులూరించే విందును ఏర్పాటు చేశారు. విభిన్న రకాల పదార్థాలేకాదు.. విదేశీ అతిథులు వడ్డించే పాత్రలు కూడా విశేషంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. వెండి పూత పూసిన పాత్రలలో అతిథులకు భోజనం వడ్డించనున్నారు. అలాగే, జైపూర్‌కు చెందిన ఓ హస్తకళా సంస్థ అత్యంత ఆకర్షణీయంగా రూపొందించిన ప్రత్యేకమైన పాత్రలు చూపరులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. భారతీయ హస్తకళా నైపుణ్యాపు విశిష్టతను ఈ పాత్రలు చాటిచెబుతున్నాయి



## జాతీయ చలనచిత్ర పురస్కారాలు –రాష్ట్రపతి

భారతదేశ విభిన్న భాషలు, సంప్రదాయాలు, సామాజిక అనుభవాలను ప్రతిబింబించడంలో చలన చిత్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను రాష్ట్రపతి ఈ సాయంత్రం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చలనచిత్రాలు ప్రేక్షకులను అలరించడమే కాకుండా.. వివిధ ప్రాంతాల ప్రజలను కలుపుతాయన్నారు. భారతదేశపు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడంలో చలన చిత్రాలు సహాయపడతాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నకేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. విజేతలకు అభినందనలు తెలుపుతూ.. తెర వెనుక పనిచేస్తున్న సాంకేతిక నిపుణులు, సినిమాటోగ్రాఫర్లు ఇతర సభ్యుల కృషిని ప్రశంసించారు. భవిష్యత్‌లో జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వీలుగా తమ తమ ప్రాంతాలలో ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశాన్ని గుర్తించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు అశ్వినీ వైష్ణవ్ ఆహ్వానం పలికారు.

ఫీచర్ సినిమాలు, నాన్-ఫీచర్ సినిమాలు సహా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన కళాకారులు, సాంకేతిక నిపుణులు, చిత్రాలకు రాష్ట్రపతి పురస్కారాలను అందజేశారు. వీరిలో ఉత్తమనటులుగా మమ్ముట్టి, కార్తిక్ ఆర్యన్ పురస్కారాన్ని అందుకోగా, ఉత్తమ నటి పురస్కారాన్ని యామీ గౌతమ్ అందుకున్నారు. ఇక తెలుగు చలనచిత్రాలకు సంబంధించి ఉత్తమ బాల నటుడి విభాగంలో '35 చిన్న కథ కాదు' సినిమాకి అరుణ్ దేవ్, ఉత్తమ సంభాషణలు విభాగంలో 'లక్కీ భాస్కర్' సినిమాకు దర్శకులు వెంకీ అట్లూరి, ఉత్తమ ప్రజాదరణ చిత్రంగా నిలిచిన 'కల్కి 2898 ఏడీ'చిత్రానికి దర్శకులు నాగ్ అశ్విన్ పురస్కారాలను స్వీకరించారు.

## టచ్డ్ యాజ్ వాటర్' నిశ్శబ్ద చిత్రానికి ఉత్తమ యానిమేషన్ పురస్కారం

72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో 'టచ్డ్ యాజ్ వాటర్' నిశ్శబ్ద చిత్రానికి ఉత్తమ యానిమేషన్ ఫిల్మ్ అవార్డు లభించింది. ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత జోషి బెనెడిక్ట్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రజత కమలాన్ని ప్రదానం చేశారు. సంభాషణలు లేకుండా అద్భుతమైన దృశ్యరూపంతో కథను నడిపించినందుకు ఈ గుర్తింపు దక్కింది.

## ఉత్తమ చారిత్రక పునర్నిర్మాణ చిత్రంగా హిందీ చిత్రం 'కాకోరీ'కి జాతీయ అవార్డు

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలలో హిందీ చిత్రం 'కాకోరీ' ఉత్తమ చారిత్రక పునర్నిర్మాణ చిత్రంగా నిలిచింది. నిర్మాతల తరపున ప్రతినిధి జస్వీందర్ సింగ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రజత కమలాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య పోరాట ఘట్టాన్ని అద్భుతంగా ఆవిష్కరించినందుకు ఈ జాతీయ గుర్తింపు దక్కింది.

గుజరాత్‌లోని ఏక్తా నగర్ వేదికగా నిర్వహించిన 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో హిందీ చిత్రం 'కాకోరీ' విశిష్ట గౌరవాన్ని దక్కించుకుంది. ఉత్తమ బయోగ్రాఫికల్ / హిస్టారికల్ రీకన్‌స్ట్రక్షన్ / కంపైలేషన్ ఫిల్మ్ విభాగంలో ఈ చిత్రానికి జాతీయ అవార్డు వరించింది. చిత్ర నిర్మాతలు కేఎస్ఆర్ బ్రదర్స్, మింటీ మిశ్రా తరపున వారి ప్రతినిధి జస్వీందర్ సింగ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు.




## స్వాతంత్ర్య సమర గాథకు సజీవ దృశ్యరూపం

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో చారిత్రాత్మక ఘట్టమైన కాకోరీ రైలు దోపిడీ ఉదంతం, విప్లవ వీరుల త్యాగాలను కళ్లకు కట్టేలా ఈ చిత్రం తెరకెక్కించింది. చరిత్రను వక్రీకరించకుండా సహజసిద్ధమైన రీతిలో తెరపై పునర్నిర్మించినందుకు గాను జ్యూరీ ఈ చిత్రానికి అవార్డును ఖరారు చేసింది. దేశభక్తిని రగిలించే చారిత్రక ఘట్టాలను సమగ్ర పరిశోధనతో భావితరాలకు అందించినందుకు ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించిందని చిత్ర బృందం పేర్కొంది.

## జాతీయ చలనచిత్ర పురస్కారాలు: 'చోళా డోరా ఔర్ సూయీ' చిత్రానికి ప్రత్యేక ప్రశంసా-పత్రం

గుజరాత్‌లోని ఏక్తా నగర్ వేదికగా జరుగుతున్న 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో హిందీ నాన్-ఫీచర్ విభాగంలో ప్రశంస లభించింది. హిందీ నాన్-ఫీచర్ చిత్రం 'చోళా డోరా ఔర్ సూయీ' ప్రత్యేక ప్రస్తావన పురస్కారానికి ఎంపికైంది. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన జైమిన్ మోదీ, లోకేష్ ఘాయ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రత్యేక ప్రస్తావన ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

## మలయాళ చిత్రం 'భద్ర-కాళి నాటకం'కు జాతీయ అవార్డుల ప్రత్యేక ప్రస్తావన ప్రశంసా-పత్రం

72వ జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమంలో మలయాళ చిత్రం 'భద్ర-కాళి నాటకం' ప్రత్యేక ప్రస్తావన సర్టిఫికెట్ అందుకుంది. చిత్ర దర్శకుడు ఆనంద జ్యోతి పాలక్కపిల్లికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేశారు. సాంప్రదాయ కళారూపాలను ప్రతిబింబించేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించినందుకు గుర్తింపు లభించింది.

గుజరాత్‌లోని ఏక్తా నగర్ వేదికగా జరుగుతున్న 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో మలయాళ చిత్రానికి గుర్తింపు లభించింది. మలయాళ చిత్రం 'భద్ర-కాళి నాటకం' జాతీయ స్థాయిలో ప్రత్యేక ప్రస్తావన (స్పెషల్ మెన్షన్) పురస్కారానికి ఎంపికైంది. ఈ చిత్ర దర్శకుడు ఆనంద జ్యోతి పాలక్కపిల్లి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రత్యేక ప్రస్తావన ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

### సంప్రదాయ నాటక కళారూపానికి దక్కిన జాతీయ గౌరవం

కేరళ సంప్రదాయ కళలు, నాటక సంస్కృతి నేపథ్యంతో రూపొందిన 'భద్ర-కాళి నాటకం' చిత్రాన్ని జ్యూరీ సభ్యులు ప్రత్యేకంగా ప్రశంసించారు. కళారూపాల ఔన్నత్యాన్ని తెరపై ప్రభావవంతంగా ఆవిష్కరించినందుకు ఈ ప్రశంసాపత్రం దక్కింది. రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం చిత్ర బృందానికి గర్వకారణమని దర్శకుడు పేర్కొన్నారు.

### భారతీయ సంస్కృతి, కళారూపాలకు లభించిన గుర్తింపు

దేశవ్యాప్తంగా వివిధ భాషల నుంచి నాన్-ఫీచర్ విభాగంలో పోటీపడిన డాక్యుమెంటరీలు, లఘు చిత్రాల నుంచి 'చోళా డోరా ఔర్ సూయి' ఈ గుర్తింపు పొందింది. భారత సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయ కళలు, నేత పరిశ్రమ వంటి అంశాలను తెరపై ఆవిష్కరించిన విధానానికి ఈ పురస్కారం లభించింది.

## సినిమాపై ఉత్తమ పుస్తకంగా కన్నడ రచన 'నానిరువుదే నిమగాగి'.. డాక్టర్ ప్రదీప్ కెంచనూరుకు స్వర్ణ కమలం

గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో సినిమా విభాగంలో ఉత్తమ గ్రంథ పురస్కారాన్ని ప్రదానం చేశారు. సినిమాపై వెలువడిన రచనల విభాగంలో రచయిత డాక్టర్ ప్రదీప్ కెంచనూరు రచించిన 'నానిరువుదే నిమగాగి: కన్నడ సినిమాద తత్వ మత్తు రాజకీయ' అనే కన్నడ పుస్తకం జాతీయ స్థాయిలో ఉత్తమ పుస్తకంగా ఎంపికైంది. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి గాను ఆయనకు స్వర్ణ కమలం అవార్డును అందజేశారు.

## కన్నడ సినీ తాత్వికత, రాజకీయ విశ్లేషణకు గుర్తింపు

కన్నడ చిత్ర పరిశ్రమలోని భావజాలం, తాత్వికత, రాజకీయ కోణాలను సమగ్రంగా విశ్లేషిస్తూ డాక్టర్ ప్రదీప్ కెంచనూరు ఈ పరిశోధనాత్మక పుస్తకాన్ని రచించారు.

భారతీయ సినిమా విశ్లేషణ, రచన విభాగానికి ఇచ్చే అత్యున్నత గౌరవంగా ఈ పురస్కారాన్ని పరిగణిస్తారు. జాతీయ స్థాయిలో దేశవ్యాప్తంగా వచ్చిన వివిధ భాషల సినీ గ్రంథాల నుంచి ఈ పుస్తకం ఎంపిక కావడంపై కన్నడ సినీ, సాహిత్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.



# కాశీమజిలీ కథలు

(మధిర సుబ్బన్న దీక్షితులు)

**డా. మాదిరాజు బ్రహ్మానంద రావు**



విక్రమసింహుని కథ -రెండవభాగం- పురుషద్వేషిణి కథ

రాజకుమారుడైన విక్రమసింహుని కోరికపై మంత్రి కుమారుడు బహుశ్రుతుడు పురుషద్వేషిణి జలక్రీడ లాడే సరోవరానికి తీసుకొని వెళ్ళాడు. ఇంతలో "రాకుమార్తె పురుష ద్వేషిణి తన చెలికత్తెలతో జలకేళికై సరోవరానికి వస్తున్నదని- పురుషులెక్కడివారక్కడే దూరంగా తొలగిపోవా"లనే చాటింపు వినబడింది. బహుశ్రుతుడు విక్రమసింహుడు ఆ సరోవరం ఒడ్డునే ఉన్న చెట్టు ఎక్కి దాక్కొని కూర్చున్నారు. వారికి జలక్రీడలు సలిపే కాంతలు స్పష్టంగా కనిపిస్తున్నారు. వారాడుకొనే మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఇంతలో పురుషద్వేషిణి కలభాషిణి, మంజువాణి, భ్రమరవేణి మొదలైన చెలికత్తెలతో సరోవరానికి వచ్చింది. వారందరూ జలక్రీడలాడుతున్నారు. ఆ సమయంలో మంజువాణి పురుషద్వేషణితో 'నీవెందుకు పురుషద్వేషణిగా మారా'వని అడిగింది. పురుషుడైన తండ్రిని కూడా చూడటానికి ఇష్టపడని పురుషద్వేషిణికి మంజువాణి ప్రశ్న చీకాకు తెప్పించింది. పురుషుల ప్రసక్తి తనవద్దకు తేవద్దని కోపగించింది. అయినా రాజకుమార్తెతో చనువున్న మంజువాణి పట్టుబట్టగా పురుషద్వేషిణి చివరకు అతి బలవంతంగా-తనకు పూర్వజన్మస్మృతికలిగి ఉండటం వలన - ఆమె తన కథనీవిధంగా చెప్పసాగింది.

రత్నాంగి కథ

"నేను పూర్వజన్మలో ఒక రత్నాల వర్తకుని కుమార్తెను. అప్పుడు నా పేరు రత్నాంగి. తల్లిదండ్రులకు లేక లేక పుట్టిన కుమార్తెనవటం చేత నన్ను నా తండ్రి గారాబంగా పెంచి పెద్ద చేసి ఒక వైశ్య కుమారునకిచ్చి పెళ్లి చేశాడు. కానీ నా భర్త పరమ దుర్మార్గుడు. జూదరియై తండ్రితాతలు సంపాదించిన ఆస్తి అంతా పోగొట్టసాగాడు. నేను ఎన్నిసార్లో జూదమాడవద్దని బ్రతిమిలాడి చెప్పాను. కాని నా మాటలు వినలేదు. చివరకు తినటానికి తిండి- కట్టుకోవడానికి బట్టలు లేని స్థితికి సంసారాన్ని తెచ్చాడు. ఇంతటి దారిద్ర్యంలో ఇక చేసేదేమీ లేక నేను నా భర్తతో కలిసి పుట్టింటికి చేరుకున్నాను. నా తండ్రికి నా దీన స్థితిని తెలియనీయక -ఆత్మగౌరవంతో- నా భర్తను గురించి గొప్పగా చెప్పి- 'నా భర్త సముద్ర వ్యాపారం చేయదలచుకున్నాడని -అందుకోసం కొంత సొమ్మును అప్పుగానైనా ఇప్పించ'మని కోరాను. అపుడు నాతండ్రి నవ్వి 'అప్పుగా ఎందుకు ఆడబ్బు నేనే ఇస్తా'నంటూ కొంత ధనాన్ని నాచేతనుంచాడు. నేను నా భర్తతో 'ఇకముందు జూదమాడ'నని ఒట్టు పెట్టించుకున్నాను. నేను నా భర్త తిరిగి అత్తవారింటికి వెళ్తున్నాము. నాకు నా తండ్రి ఇచ్చిన సొమ్మును తనకివ్వననే అనుమానంతో నా భర్త త్రోవలోనున్న ఒక పాడుబడిన నూతిలో నన్ను పడవేసి డబ్బు తీసుకొని వెళ్ళిపోయాడు. బావిలోపల ప్రేలాడే ఒక తీగను పట్టుకొని నన్ను రక్షింపమంటూ అరవసాగాను. నా అరపులను విని కొందరు బాటసారులు నన్ను బావినుండి పైకి తీసి రక్షించి తిరిగి నన్ను నా తండ్రి వద్దకు చేర్చారు. నా తండ్రి 'ఏం జరిగింద'ని నన్ను ప్రశ్నింపగా అప్పటికి జరిగిన విషయాన్ని దాచిపెట్టి- దారి దొంగలు మమ్ములను దోచుకుని నన్ను బావిలో పడేశారని- నా భర్తను దొంగలు చావబాదారని- అతడేమైనాడో తెలియదని అబద్ధాలు చెప్పాను. కొన్ని రోజులు తర్వాత నా తండ్రి వద్దనే ఉండి నేను మరి కొంత డబ్బును తీసుకొని అత్తవారింటికి చేరాను. అప్పటికే డబ్బంతా పోగొట్టుకొని దరిద్రస్థితిలో ఉన్న భర్తను చూసి జాలితో అవసరమైనప్పుడల్లా కొంత డబ్బులు ఇవ్వసాగాను. నేను

అప్పుడప్పుడిచ్చే సొమ్మును కాక సొమ్మంతా ఒకే సారి కాజేయాలనుకొన్న నాభర్త ఒక రాత్రి నా పీక పిసికి చంపి డబ్బు తీసుకొని పారిపోయాడు. నేను మరుజన్మలో నా పాతివ్రత్య మహిమతో రాజకుమార్తెగా పుట్టాను. లోకంలో పురుషులంతా ఈ విధంగానే ఉంటారని నిశ్చయించుకొని అప్పటినుండి పురుషద్వేషిణినిగా మారిపోయాను". అంటూ పురుషద్వేషిణి తన కథనంతా చెప్పింది.

చెట్టుపైన దాగి ఉన్న మంత్రికుమారుడు బహుశ్రుతుడు పురుషద్వేషిణి చెప్పిన కథనంతా విన్నాడు. విక్రమసింహుడు మాత్రం పురుషద్వేషిణిని చూచినది మొదలు పరవశుడై యున్నాడు. పురుషద్వేషిణి సరోవరంనుండి వెళ్లిపోగానే వారిద్దరు చెట్టుదిగారు. విక్రమసింహుడు ఎట్లైనా పురుషద్వేషిణితో తన వివాహం జరిపించమని చెలికాని వేడుకోసాగాడు. అప్పుడు బహుశ్రుతుడు రాజకుమారునితో ఇప్పుడీ స్థితిలో ఆమె పెండ్లికి ఒప్పుకోదని-అందుకు తగిన ఉపాయాన్ని ఆలోచిద్దామని మిత్రునకు నచ్చజెప్పాడు.

విక్రమసింహుడు, బహుశ్రుతుడు పురుషద్వేషిణి రాజ్యానికి చేరుకున్నారు. ఒక పూటకూటింటిలో బస చేశారు. ఆమె నుండి పురుషద్వేషిణిని గూర్చిన సమాచారమంతా గ్రహించారు.

ఈ పట్టణం పేరు సానువంతమని-దీనిని పరిపాలిస్తున్నది భానుమంతుడనే రాజని- పురుషద్వేషిణి ఈతని కుమార్తెయని తెలుసుకున్నారు. కొన్ని రోజుల తర్వాత మిత్రులు తమ వద్దనున్న విలువైన వజ్రాలనమ్మి వచ్చిన డబ్బుతో అనేక భవనాలను అన్ని హంగులతో వైభవంగా ఒక పురాన్ని నిర్మించారు. భవనాలను జనులకు ఉచితంగా ఇచ్చి ప్రజలందరు అక్కడ నివాముండే ఏర్పాటును చేసారు. అవసరమైన వారికి ధన సహాయం చేస్తూ ప్రజలకు ఆప్తులయ్యారు. జనులసందడి పెరగగానే విక్రమసింహుని ఆ పురానికి ఏలికగా ప్రకటించి బహుశ్రుతుడు తాను మంత్రిగా ప్రకటించుకున్నాడు. స్వంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. విక్రమసింహుడు తాను వనితా ద్వేషిగా ప్రచారం చేసుక్న్నాడు. అతడు బయటకు వస్తే స్త్రీలెవరు బయటకు రాకూడనే చాటింపు వేయించాడు.




పురుషద్వేషిణి జలక్రీడకై సరోవరానికి వెళ్లాలంటే వనితాద్వేషి పురం మీదుగనే వెళ్లాలి. వనితాద్వేషి వెళ్లే సమయంలో స్త్రీలు, పురుషద్వేషిణి వెళ్లే సమయంలో పురుషులు బయటకు రాకూడనే ఆంక్షలతో దేశం లోని స్త్రీ పురుషులందరు ఇబ్బంది పడసాగారు. వారందరు కలిసి ఒకనాడు రాజైన భానుమంతుని దగ్గరకు వెళ్లి తమగోడునంతా వెళ్లబోసుకున్నారు. రాజు వారి మొరనంతా విని మంత్రి సలహాతో వనితాద్వేషిని రాజసభకు పిలిపించాలని నిర్ణయించుకొని అతనిని రాజసభకు రమ్మని ఆహ్వానిస్తూ ఒక లేఖను వ్రాసి ఆతనికి పంపాడు. ఆ లేఖనందుకొని బహుశ్రుతుడు రాజునకు వనితాద్వేషి తరపున ఒక లేఖ వ్రాస్తూ " మార్గమధ్యంలో గానిసభలో గానీ స్త్రీలు లేకుంటే మా రాజు మీ సభకు వస్తాడ"ని కబురు పంపించాడు. రాజు దీనికి ఒప్పుకో-గా- వనితాద్వేషియైన విక్రమసింహుడు తన మంత్రియైన బహుశ్రుతునితో రాజసభకు చేరుకున్నాడు. వనితాద్వేషి గురించి అంతకుముందే విన్న పురుషద్వేషిణి కూడా 'ఒకడు వనితాద్వేషి కావటానికి

కారణమేమిటో తెలుసుకోవా'లనే కుతూహలంతో చాటుగా సభలో ఒక మూల తన చెలికత్తెలతో కూర్చున్నది. ఆ సమయంలో మంత్రి వనితాద్వేషితో 'మీరెందుకు వనితాద్వేషిగామారా'రని అడిగాడు. అది విన్న విక్రమసింహుడు ఒక్క నిమిషం చెవులు మూసుకుని " వనిత-అనే పదాన్ని తాను వినదల్చుకోలేదని- తనకు వనితలంటే పరమద్వేషమని- అయినా సభలో అడుగుతున్నారు కాబట్టి 'ఎవరైనా సభలో ప్రశ్న అడిగితే దానికి తప్పనిసరిగా జవాబు చెప్పా'లనే బృహస్పతి వచనమొకటి ఉండటం వలన-దాని ప్రకారం నేను జవాబు చెప్పవలసి వస్తున్న"దని ఇట్లా చెప్పసాగాడు.

"నాకు పూర్వజన్మజ్ఞానం ఉంది. అందుచేత నా పూర్వ జన్మ కథ చెబుతున్నాను. నేను పూర్వజన్మలో ఒకవర్తకుని కుమారుడను.నా పేరు కాంతివర్మ. నేను యుక్తవయసుకు రాగానే నా తండ్రి ఒక రత్నాల వర్తకుని కుమార్తె అయిన రత్నాంగి అనే ఆమెతో నాకు వివాహం జరిపించాడు. నా భార్య చాలా అందగత్తె. "భార్యా రూపవతీ శత్రుః" అని అంటారు కదా! ఆమె అందమే నా దుఃఖానికి మూలమైంది. ఆమె కాపురానికి రాగానే నా తల్లిదండ్రులు చనిపోయారు. పెత్తనమంతా ఆమె చేత చిక్కించుకొంది. అది సొమ్మంతా తన ఇష్టం వచ్చినట్టు ఖర్చు పెడుతూ కొద్ది కాలానికి నన్ను బికారిని చేసింది. నేనెంత బ్రతిమాలినా వినక ఆమె ఒక రోజు తన పుట్టింటికి లేచి పోసాయింది. భార్య విడిచి పెట్టినవానికి గౌరవముండదనే భయంతో నేను ఆమె వెంటనంటి పోసాగాను. అట్లా నేను దాని వెంటబడి రావటం ఇష్టం లేని ఆమె నన్ను త్రోవలో ఒక పాడుబడిన బావిలోకి తోసి పుట్టింటికి వెళ్ళిపోయింది. నన్ను కొందరు బాటసారులు రక్షించారు. ఇంతజరిగినా ఆమెపై నేనేమాత్రం కోపం పెట్టుకోక నేను నా భార్య పుట్టింటికి వెళ్లాను. ఇది సహించక ఒక రోజు నిద్రలో నేను గాఢనిద్రలో ఉన్నప్పుడు నన్ను గొంతునులిమి చంపింది. నేను నీతిగా ప్రవర్తించిన కారణంగా నేను మరుజన్మలో రాజునై పుట్టాను. పూర్వజన్మ జ్ఞానం కలిగిన నేను అప్పటినుండి వనితాద్వేషిగా మారాను".

వనితాద్వేషి చెప్పిన కథనంతా సభలో చాటునుండి విన్న పురుషద్వేషిణి కోపంతో ఒక్క ఉదుటున సభముందరికి వచ్చి వనితా ద్వేషితో "ఓహో బాగా ఉందే! ఈ పాపపు పనులన్నీ చేసింది నీవా? నేనా? " అని కోపంతో అరిచింది. అప్పుడు వనితాద్వేషి కూడా ఇంకా కోపంతో ఊగిపోతూ "మళ్లీ ఈ జన్మలో కూడా నాకు ఇక్కడ దాపురించావా! "సాహసం షడ్గుణం చైవ " అన్నట్లు స్త్రీలకు పురుషులకంటే సాహసం ఆరురెట్లు అధికమంటూ ఆగ్రహాన్ని ప్రదర్శింప సాగాడు. 'నీవే పాపివంటే-నీవే పాపి'వంటూ ఒకరితో నొకరు పోట్లాడుకోసాగారు. ఎంతకు తెగని ఈ పోట్లాటను చూసిన మంత్రి 'మీ ఇద్దరు విడివిడిగా ఏదైనా చెప్పదలుచుకుంటే చెప్పుకో'మన్నాడు. అప్పుడు పురుషద్వేషిణి సభాసదులతో 'పూర్వజన్మలో ఇతడు చేసిన పాపాలన్నీ నాకంటగట్టాలనుకుంటున్నాడు. ఇతడు చెప్పిన రత్నాంగిని నేనే. పూర్వజన్మలో నేనీతనికి భార్యను. " అన్నది. వనితాద్వేషి కూడా "పూర్వజన్మలో ఈమె నా భార్యే. ఆమె చేసిన తప్పులన్నీ నాకంటగట్టాలనుకుంటున్నది" అని సభలో చెప్పాడు. వీరిద్దరి వాదాన్ని విన్న తరువాత మంత్రికి ఏమి చేయాలో తోచలేదు.

అపుడు బహుశ్రుతుడు కల్పించుకొని "దీనికి నేనొక పరిష్కారం చెబుతాను. అందుకు ఇద్దరికీ సమ్మతమైతే దాన్నే చేద్దాం . పూర్వజన్మలో వీరిద్దరెట్లైనా భార్యాభర్తలు. ఇప్పుడీ జన్మలో కూడా వీరిద్దరికీ వివాహం చేద్దాం. వీరిద్దరు పూర్వ జన్మలో వలె కాకుండా కలిసి కాపురం చేస్తే సంతోషపడదాము. వీరిద్దరికి ఇష్టమైతే ఇప్పుడే వీరికి పెండ్లి చేద్దాం " అని రాజునకు విన్నవించాడు.

పురుషద్వేషిణికి విక్రమసింహుని చూసిన మొదలుగా అతనిపై ప్రేమ పుట్టడం వల్ల వెంటనే ఆమె వివాహానికి అంగీకరించింది. ఇంతవరకు పెండ్లికి ఒప్పుకోని కూతురు పెండ్లికిఒప్పుకున్నందుకు రాజు చాలా సంతోషపడ్డాడు. అప్పుడు బహుశ్రుతుడు బెట్టుగా రాజుతో "మారాజు అంత త్వరగా ఈ వివాహానికి అంగీకరించడు. కానీ నేను అతన్ని ఇంటికి తీసుకువెళ్లి ఏదో విధంగా ఆతనిని నా శాయశక్తుల పెండ్లికి ఒప్పిస్తాను". అంటూ విక్రమసింహునితో కలిసి సభనుండి వెళ్లిపోయాడు. మరునాడు బహుశ్రుతుడు " తమ రాజు వనితాద్వేషుడైనా-అతికష్టంపై పురుషద్వేషిణిని వివాహమాడటానికి ఒప్పుకున్నా"

(ఇంకా వుంది)

# రాజసూయ యాగము

పాలకుర్తి రామమూర్తి



ధృతరాష్ట్రుడు రాజ్యవిభాగము చేస్తూ పాండవులకు వారి భాగంగా ఖాండవ అరణ్యాన్ని (ఖాండవప్రస్థం) అప్పగించి పాలించమని పంపించాడు. నిజానికి అది కౌరవ పాలనలోని ప్రదేశమే అయినా అక్కడ అప్పటికే బలవంతులు, క్రూరులునైన నాగవంశీయులు నివసిస్తూ ఉన్నారు. పలుమార్లు కౌరవ పాలనను ధిక్కరిస్తూ తమ ఇఛ్ఛానుసారం అరాచకాన్ని సృష్టిస్తున్న నాగవంశీయుల అధీనంలో ఉన్న ప్రదేశాన్ని పాండవులకు అప్పగించడంలో ధృతరాష్ట్రుని వ్యూహం.. తనకు ప్రత్యక్ష ప్రమాదం లేకుండా ప్రత్యర్థిని సమస్యలోనికి నెట్టడం.. దీనిలో ధృతరాష్ట్రునికి మూడు ప్రయోజనాలు ఉన్నాయి. మొదటిది.. సమర్థులు, బలవంతులైన పాండవులు నాగవంశీయులను నిగ్రహించ గలిగితే అక్కడ తమ రాజ్యం సుస్థిరం అవుతుంది. నాగజాతీయుల సమస్య పూర్తిగా పరిష్కారమవుతుంది. కౌరవ సామ్రాజ్యం సువిశాలమౌతుంది. రెండవది, ఒకవేళ పాండవులను నాగవంశీయులు సంహరించగలిగితే తమ చేతికి మట్టి అంటకుండా దాయాదులు మరణిస్తారు, పాండవుల సమస్య తొలగిపోతుంది... మూడవది, పాండవులు బలవంతులు, నానాయుద్ధ విశారదులు కావడం వల్ల నాగవంశీయులను జయించలేకపోయినా వారిని చాలా వరకు అంతం చేసి బలహీనపరుస్తారు. ఆ పరిస్థితులలో హతశేషులైన నాగవంశీయులను నిగ్రహించడం తమకు సులువు అవుతుంది. ఇన్ని విధాలుగా ఆలోచించిన ధృతరాష్ట్రుడు పాండవులను ఇంద్రప్రస్థానికి పంపడం జరిగింది. దీనికి ఇదివరకు తాను పొందిన కణికుని బోధ కూడా ప్రేరణ కావచ్చు.

ఇప్పుడు పాండవుల ముందు రెండు లక్ష్యాలు ఉన్నాయి. మొదటిది తాము క్రొత్తగా పొందిన రాజ్యాన్ని నిష్కంటకం చేసి సుపరిపాలనను అందించాలి. రెండవది తమను తాము ప్రపంచానికి పాలకులుగా పరిచయం చేసుకోవాలి. పాలకునిగా ధర్మరాజు పరిస్థితిని విశ్లేశించుకొని అవగాహన చేసుకున్నాడు. నాగజాతివారు రాత్రివేళలలో జనపదాలపై పడి దోచుకోవడం, పగలంతా దట్టమైన అరణ్యంలో తలదాచుకుంటున్నారు. అరణ్యం దట్టంగా ఉండడం వల్ల నాగజాతీయులకు, నాగజాతీయులు బలంగా ఉండడం వల్ల అడవికి భద్రత ఉన్నది. అందువల్ల వారి అరాజకాలు నిర్విఘ్నంగా కొనసాగడం, దానితో ప్రజలు భయభ్రాంతులై నాగజాతీయుల శాసనాన్ని ఉల్లంఘించలేని దురవస్థలో ఉన్నారు. అందుకే ముందుగా నాగజాతి వారిని జయించి, అరణ్యాన్ని దహించి జనపదంగా మార్చాలనే నిర్ణయం తీసుకున్నాడు.

ఒక అరణ్యాన్ని దహించడం పర్యావరణాన్ని నాశనం చేయడం, అందులో ఆవాసముంటున్న వారిని స్థానభ్రష్టులను చేయడం అన్యాయం కాదా? ఇది ఆలోచన చేయవలసిన అంశమే. అయితే జనపదాన్ని నిర్మించాలన్నా, ప్రజలకు ఆహారాదులు సమకూర్చాలన్నా, సంపదను సృష్టించాలన్నా ఒక్కొక్కసారి అరణ్యాన్ని దహించక తప్పదు (అది అన్ని కాలాలకు, అన్ని పరిస్థితులకు అన్వయం కాకపోవచ్చును కూడా). నాగజాతీయుల నుండి సామాన్య ప్రజల రక్షణ, రాజ్య నిర్మాణం, ఆర్థికాభివృద్ధి వంటి రాజ్యావసరాల దృష్ట్యా భూవినియోగంలో మార్పులు చేయడం పాలకుని బాధ్యతలో భాగమే. అయితే అలాంటి నిర్ణయం ప్రజాహితం, న్యాయం,

అవసరం అనే ప్రమాణాలకు లోబడి ఉండాలి. అంతేకాదు, ఆ ప్రాంతము కౌరవ సామ్రాజ్యంలో ఒక భాగము కాబట్టి రాజ్య అవసరాలకు ఏ ప్రాంతాన్నైనా కొంత పరిహారాన్ని ఇచ్చి స్వంతం చేసుకోవడం పాలకుల హక్కు. పాలకులు ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తీసుకునే నిర్ణయాన్ని పాలితులు కాదనడం సమంజసమూ కాదు. పాలకులు ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తీసుకునే నిర్ణయాన్ని పాలితులు వ్యతిరేకించినప్పుడు, వారి అభ్యంతరాల వెనుకనున్న కారణాలను పరిశీలించి, సామదానభేదదండోపాయాలతో సమస్యను పరిష్కరించడం పాలకుని కర్తవ్యం. పాండవులు అక్కడ ఒక రాజ్యాన్ని స్థాపించాలి. నాగజాతీయులు ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. అందుకే పాలకునిగా ధర్మరాజు ప్రజలకు శాంతిభద్రతలను అందించేందుకు విధిగా అరణ్యాన్ని దహించాల్సిన అవసరం ఏర్పడింది. ధర్మరాజు అవసరమైన చర్యలను చేపట్టాడు. అయితే అరణ్యదహనం సమయంలో అందులోని నాగజాతీయులతో పాటుగా క్రూరమృగాలు, సర్పాలు తప్పించుకొని పరిసర ప్రాంతాలలో ప్రజలకు హానికలిగించే అవకాశం ఉంటుంది. అందుకే తగిన ఏర్పాట్లు చేసారు. ఆ కార్యక్రమ నిర్వహణకు కృష్ణార్జునులకు బాధ్యతనప్పగించాడు. వారూ ఆ బాధ్యతను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించారు.

ఆ ప్రక్రియలో మయుడనే శిల్పి అర్జునుని శరణువేడి ఆ అరణ్యం నుండి ప్రాణాలతో బయటపడి, తదుపరి కృతజ్ఞతా సూచనగా పాండవులకు ఒక సభాభవనాన్ని నిర్మించి ఇస్తాడు.

ఆ సభాభవనంలో కొలువుతీరిన ధర్మరాజు వద్దకు నారదులవారు ఒకనాడు వచ్చి పాండురాజు కోరికగా రాజసూయ యాగాన్ని నిర్వహించమని చెపుతూ.. నిర్వహిస్తే జరిగే ప్రమాదాలను కూడా చెప్పి హెచ్చరిస్తాడు. ఆ యాగాన్ని నిర్వహించాలి అంటే.. దిగ్విజయం చేయాలి. సోదరులు, బంధువులు యాగాన్ని నిర్వహించమని చెపుతూ ముందుగా దిగ్విజయాన్ని చేద్దామని ప్రోత్సహించినా, ధర్మరాజు ఒకటికి రెండుమార్లు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోలేక శ్రీకృష్ణుని పిలిపించుకొని మాంత్రాంగం నిర్వహిస్తాడు. అయితే కృష్ణుడు దిగ్విజయ నిర్ణయాన్ని తలపెట్ట కూడదని చెపుతాడు. దిగ్విజయం చేయడం ప్రధానం కాదు. అందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి ప్రధానమైన అడ్డంకులను తొలగించాలి. మొదట సమస్యను గుర్తించాలి. తరువాత దాని మూలకారణాన్ని అన్వేషించి, తొలగించాలి.. ఆ తరువాత విస్తరణ లేదా విజయాన్నిగూర్చి ఆలోచించాలి. అందుకే కృష్ణపరమాత్మ బలాన్ని బలంతో ఎదుర్కోకుండా ఉపాయంతో ప్రధాన అడ్డంకి అయిన శక్తికేంద్రాన్ని తొలగించడం వ్యూహంగా యోచించాడు. రాజసూయ యాగాన్ని సంకల్పించడం మాత్రమే రాజసూయం కానేరదు. రాజులను జయించి తదుపరి చేయు యాగాన్ని రాజసూయంగా భావించాలి. అయితే ఎదురయ్యే ప్రమాదాలను అంచనా వేయలేకపోతే మొదటికే మోసం వస్తుంది. దానికి దార్శనికుడైన సలహాదారు అవసరం. పాండవులకు ఆ సలహాలను ఇచ్చిన కృష్ణునిమార్గదర్శన అపూర్వమైనది, అమూల్యమైనది.

"సులభాః పురుషా లోకే సతతం ప్రియవాదినః, అప్రియం చాపి పథ్యం చ వక్తా శ్రోత్రాచ దుర్లభః" (ఈ శ్లోకాన్ని శ్రీ మహాభారత రహస్యాలు అనే పుస్తకం నుండి ఉటంకించాను. రామాయణం నుండి కాదు)

ప్రపంచంలో హితాన్ని చెప్పేవారు, దానినీ ప్రియంగా చెప్పేవారు దుర్లభులు కదా.. అలాగే కృష్ణుడు దిగ్విజయాన్ని ముందుగా తలపెట్టకూడదని చెపుతాడు. ఎందుకనే విషయాన్నీ వివరిస్తాడు. ఆనాటి కాలంలో మహాబల సంపన్నమైన రాజ్యాలలో జరాసంధుడు పాలించే మగధ సామ్రాజ్యము ప్రముఖమైనది. ఇరువది మూడు అక్షౌహిణుల సైన్యంతో, శత్రుదుర్నిరీక్షుడై భరతఖండాన్ని చాలావరకు ఆక్రమించుకున్న వాడు జరాసంధుడు. అతనికి భయపడి కొందరు, బంధుత్వంచేత కొందరు, బలవద్విరోధము వద్దని కొందరు

అతని ఆజ్ఞను ఉల్లంఘించేవారు కాదు. అందులో చాలావరకు పాండవుల బంధువర్గం వారున్నారు. దిగ్విజయం ఆరంభిస్తే ముందుగా జరాసంధునితోనే ఆరంభించాలి. జయాపజయాలను నిర్ణయించలేని ఆ యుద్ధంలో ప్రతిగా పోరాడేవారంతా తమ బంధువులే కావడం వల్ల ప్రయోజనం కన్నా నష్టమే ఎక్కువ. కాబట్టి ఉపాయంతో జరాసంధుని సంహరించాకనే దిగ్విజయాన్ని ఆలోచించాలని సలహానిస్తాడు, కృష్ణుడు. దానివల్ల మరొక ప్రయోజనమూ సిద్ధిస్తుంది. జరాసంధుడు మరణిస్తే.. అతనంటే గిట్టకపోయినా భయంచేత అతనిని సేవించే రాజులందరూ సునాయాసంగా పాండవుల పక్షంలో చేరిపోతారు. జరాసంధునిచే పరాభవింపబడి అరణ్యాలలో దాక్కున్న వారూ వచ్చి పాండవులను ఆశ్రయిస్తారు. జరాసంధునిచే బంధీలయిన వారూ పాండవుల పక్షంలో నిలుస్తారు. ఈ కారణాలను దృష్టిలో పెట్టుకొని కృష్ణుడిచ్చిన సలహాను పాటిస్తారు, పాండవులు. కృష్ణుని రాజనీతి బలం, భీముని భుజబలం వెరసి జరాసంధవధ జరుగుతుంది.

ఇక్కడ మరొక రాజనీతిని ఉపదేశిస్తాడు, కృష్ణపరమాత్మ. జరాసంధుని మరణం తదుపరి అతని కుమారుడైన సహదేవునికి మగధ సామ్రాజ్యాన్ని అప్పగించి పట్టాభిషిక్తుడిని చేయడం వల్ల బలవంతమైన మగధ సామ్రాజ్యం నుండి వ్యతిరిక్తత రాలేదు. శత్రురాజ్యాన్ని శాశ్వత శత్రు రాజ్యంగా మార్చకుండా, సహదేవుని పట్టాభిషేకం ద్వారా మిత్రరాజ్యంగా మార్చే రాజకీయ దూరదృష్టిని ప్రదర్శించాడు, కృష్ణుడు. దానితో జరాసంధుని పక్షాన ఉండి పాండవులను ద్వేషించే రాజులు కూడా పాండవుల పట్ల మౌనంగా ఉండిపోయారే కాని ఎదిరించే సాహసం చేయలేదు. శత్రువును ఓడించడం అవసరమే అయినా దానికన్నా ప్రధానమైనది శత్రుత్వాన్ని తొలగించే ప్రయత్నం చేయడం. దానినే ఉపయోగించారు కృష్ణుని మంత్రాంగంతో పాండవులు. ఒకవిధంగా కృష్ణుని మంత్రాంగ రహస్యం జరాసంధుని సంహారంలో కన్నా జరాసంధుని ఆధిపత్య వ్యవస్థను పాండవులకు అనుకూలంగా మార్చడంలో ప్రతిబింబించింది అనుకోవచ్చు. ధర్మరాజు యాగ సమయంలో భీష్మాదులైన పెద్దలను సగౌరవంగా ఆహ్వానించి వారికి అర్హమైన బాధ్యతలను అప్పగించడం వల్ల వారిలో ఏ విధమైన అసంతృప్తికి తావు లేకుండడమే కాక మనస్ఫూర్తిగా సహకరించారు. దుర్యోధనునకు కూడా సామంతులు తెచ్చి ఇచ్చే మణిమాణిక్యాది సంపత్తిని అందుకొనుటకు, వినియోగించుటకు దుర్యోధనునికి బాధ్యతను అప్పగిస్తాడు. దీని వల్ల కౌరవ సామ్రాట్టూ (అప్పటికి ధృతరాష్ట్రుడే సామ్రాట్టుగా ఉన్నా), సహోదరుడు నైన వానికి తగిన గౌరవాన్ని ఇచ్చినట్లుగా ప్రకటితమయింది. ఇక్కడ ఒక విషయం గుర్తించాలి. నాయకుడు తనకు ఇష్టమైన వారికే బాధ్యతలు ఇవ్వడం కాదు.. సమర్థత ప్రాతిపదికగా వారివారి సామర్థ్యానికి తగిన స్థానంలో నియోగించి వారి సమర్థతను వినియోగించడంలోనే విజయం సాధిస్తాడు. కాకపోతే, మయసభలో పరాభవము పొందిన దుర్యోధనునిలో పాండవుల ఐశ్వర్యము అసూయనూ తట్టిలేపింది. నిజానికి నాయకుడు సమన్యాయం చేసే ప్రయత్నం చేయగలడే కానీ ఎదుటివారి మనస్సులోని అసూయను మాత్రం తన ధర్మ వర్తనతో, సమభావనతో పూర్తిగా తొలగించలేడు.

రాజసూయ యాగ సందర్భముగా అగ్రపూజ విషయములో భీష్ముని సూచనమేరకు ధర్మరాజు కృష్ణుని అర్చించడం, దానిని నిరసించిన శిశుపాలుడు కృష్ణుని తూలనాడడం, అప్పటికి కృష్ణుని పట్ల శిశుపాలుడొనర్చిన తప్పులు నూరును మించిపోవడం జరుగుతుంది. దానితో శిశుపాలుని తల్లికి ఇచ్చిన మాట ప్రకారము కృష్ణుడు నూరు తప్పులు మన్నించి తదుపరి అతని శిరస్సును ఖండిస్తాడు. ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి. శిశుపాలుడు యాగానికి ఆహ్వానితుడు. అతనికి అక్కడి పద్ధతులు ఇష్టం కాకుంటే వెళ్ళిపోవచ్చు. కాని యజ్ఞ వేదికను యుద్ధవేదికగా మార్చే స్వాతంత్ర్యంలేదు. ధర్మరాజుతో సహా ఎవరు వారించినా అతడు

వినకుండా కృష్ణుని నిందిస్తుండమే కాక, "అతని సేనాధిపతి సునీథుడనే వాడు మిక్కిలి కోపంతో కఠినంగా మాట్లాడుతూ, తమవైపు ఉండే రాజులందరినీ ఒకటిగా కూర్చుకొని, శిశుపాలుని అనుమతితో యుద్ధానికి సిద్ధమయ్యాడు. (భారతం, సభాపర్వం, 2-32). దానికి ప్రతిగా యదువృష్ణిభోజ కుకురాంధక వంశ వీరులు యుద్ధానికి సన్నద్ధమయ్యారు (రయవిచలత్తురంమ తరంగములన్... భారతం, సభాపర్వం, 2-33). ఈ సంక్షోభం కారణంగా ఆ ప్రమాదాన్ని నివారించేందుకు తప్పనిసరిగా కృష్ణుడు శిశుపాలుని సంహరించక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఒక్క శిశుపాలుని సంహరణతో యుద్ధవాతావరణం సద్దుమణిగింది. యజ్ఞం నిర్విఘ్నంగా పరిసమాప్తమయింది. తదుపరి శిశుపాలుని కుమారునిచే తండ్రికి అంతిమ సంస్కారం చేయించడం వల్ల అనవసరమైన ఘర్షణ నివారితమయింది.

పాలకుని బాధ్యత కేవలం ధర్మాన్ని బోధించడం కాదు; పరిస్థితిని సరిగ్గా అర్థం చేసుకొని, ప్రజల శాంతి-భద్రతలను కాపాడుతూ, అవసరమైనప్పుడు కఠిన నిర్ణయాలు తీసుకోవడం కూడా పాలకుని కర్తవ్యమే. రాజసూయ యాగం తదుపరి దాదాపుగా ఇరువది మూడు సంవత్సరాల పిమ్మట జూదం జరిగినట్లుగా చెపుతారు. (రాజసూయానంతరమున ధర్మజుడిరువదిమూడు సంవత్సరములు ప్రపంచసామ్రాజ్యమును ఇంద్రప్రస్థము రాజధానిగా నేలెనని... శ్రీమహాభారత రహస్యము అనే పుస్తకంలో వ్రాయబడింది) దాని పరి-ణామాలు మనందరికీ తెలిసినవే కదా..

నిజానికి బాహిరంగా చూస్తే రాజసూయ యాగనిర్వహణ పాండవులు ఉదాత్త కార్యాన్ని నిర్వహించిన విధానానికి ప్రతీకగా భావించవచ్చు. కాని దీనినే లోతుగా పరిశీలిస్తే, పాండవులు తమ బయటి శత్రువైన జరాసంధుడిని కృష్ణపరమాత్మ సహకారం ద్వారా పరిష్కరించుకున్నారు. బయటి తిరుగుబాటుదారులైన నాగజాతీయులను తమశక్తియుక్తులు, బలమైన వ్యవస్థను నిర్మించుకోవడం ద్వారా పరిష్కరించుకున్నారు. రాయసూయ యాగ సందర్భంలో సభలో శిశుపాలుని రూపంలో ఎదురైన సంక్షోభాన్ని నిర్ణయాత్మక చర్యల ద్వారా పరిష్కరించుకున్నారు. కానీ అంతర్గత శత్రువైన దుర్యోధనుని అసూయా ద్వేషాలను సకాలంలో గుర్తించి ప్రతిచర్యలను తీసుకోవడంలో విఫలులవడం మూలంగా సమస్య పరిష్కారం కాలేదు. మహా-యుద్ధానికి తెరలేచింది.

అంతర్గతంగా పాండవుల విజయం దుర్యోధనునిలో పెరిగిన అసూయ, కాలాంతరంలో మాహాజూదం, మహాయుద్ధానికి కారణమయింది. ఒక రాజ్యం బాహ్య శత్రువులను జయించడం ఎంత ముఖ్యమో, అంతర్గత శత్రుత్వాలను నియంత్రించడం అంతకంటే ముఖ్యమని మహాభారతం తెలియ-జేస్తుంది. జరాసంధుని వంటి మలవంతుడైన బాహ్య శత్రువును కృష్ణుని రాజనీతి, భీముని భుజబలం-తో జయించిన పాండవులు, తమ దాయాదుల మనసులలో పెరుగుతున్న అసూయ, ద్వేషం, కుట్రల-ను మాత్రం సకాలంలో గ్రహించి, నిరోధించలేకపోయారు. అందుకే రాజసూయం విజయగాథ మాత్రమే కాకుండా విజయానంతర ప్రమాదకర పరిణామాలకు కూడా ఒక గొప్ప పాఠంగా మారిందని భావించవచ్చు.

నమస్సులతో స్వస్తి... పాలకుర్తి రామమూర్తి

---

జీవితం అనుకున్నంత తేలికైనది కాదు. భయపడేంత భారమైనది కాదు. అనువుగా లేన-ప్పుడు విధికి తలవంచాలి. అవసరమైతే ఆ విధినే ఎదురించాలి. అనాలోచిత నిర్ణయాలకు తావివ్వకుండా ఆలోచించి తీసుకునే నిర్ణయాలే మనల్ని గెలుపుకు దగ్గరగా చేస్తాయి. జీవితానికి కొత్త అర్థాన్ని ఇస్తాయి. -ఎర్రమిల్లి రామారావు

# శివ ధర్మ పురాణం -సంక్షిప్త పరిచయం



డా !! పోచనపెద్ది వేంకట మురళీ కృష్ణ

అష్టాదశ పురాణాలను వ్యాసుడు రచించాడని లోకప్రతీతి.కాని వాయు పురాణం ప్రకారం ఒక్కొక్క మనువు కాలంలో, ఒక్కొక్కరు వ్యాస పదవిని అధిరోహించి , ఒక్కొక్క పురాణాన్ని రచించారు . ఈ పురాణాలలో కొన్ని విషయాలు వివరించడానికి తగిన అవకాశం లేకపోయింది. తరువాత మహర్షులు ఉప పురాణాలు రచించారు. ఈ ఉపపురాణాలు-కూడ పద్దెనిమిది ఉన్నాయి. ఏవి పురాణాలు? ఏవి ఉప పురాణాలు? అన్న విషయంలో పండితుల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయి.

పురాణాలు ఎన్ని ?

ఈ ప్రశ్నకు సమాధానంగా దేవి భాగవతంలో చిన్న శ్లోకం ఉంది .

మ ద్వయం, భ ద్వయం-
చైవ బ్ర త్రయం వ చతుష్టయం
అ , నా , ప , లి ం గ , కు , స్కా ని
పురాణాని పృథక్,పృథక్ "

అనగా మ తో ప్రారంభమయ్యేవి రెండు పురాణాలు. అవి మత్స్య, మార్కండేయ పురాణాలు. భతో ప్రారంభ మయ్యేవి రెండు పురాణాలు. అవి భాగవతం, భవిష్య పురాణాలు. బ్రతోప్రారంభమయ్యేవి మూడు పురాణాలు. అవి బ్రహ్మ,బ్రహ్మైవర్త,బ్రహ్మాండ పురాణం . వతో ప్రారంభమయ్యేవి నాలుగు పురాణాలు . అవి వరుసగా వరాహ , వామన , వాయు, విష్ణు పురాణాలు .అ- అగ్ని పురాణం , నా- నారద పురాణం ,గ- గరుడ పురాణం . ప- పద్మ పురాణం , లిం- లింగ పురాణం.స్కా - స్కాంద పురాణ.

ఉప పురాణాలు ఎన్ని? అవి ఏవి ?

కూర్మ పురాణంలో (7) వ అధ్యాయంలో ఈవిధంగా చెప్పబడింది .1. సనత్కుమారుడు చెప్పిన పురాణం 2.నారసింహ పురాణం . 3.స్కంద పురాణం 4. శివధర్మ పురాణం 5. ఆశ్చర్య పురాణం 6. నారదీయ పురాణం 7.కాపిల పురాణం 8.మానవ పురాణం .9 . ఔసనస పురాణం 10 . బ్రహ్మాండ పురాణం 11.వారుణ పురాణం 12. కాలికా పురాణం 13 .మాహేశ్వర పురాణం 14 .సాంబ పురాణం 15 . సౌర పురాణం 16 .పరాసర పురాణం 17 . మారీచ పురాణం 18 . భార్గవ పురాణం .

ఈ ఉప పురాణాలలో కొన్ని పురాణాలలోను కనబడతాయి . కూర్మ పురాణ రచనా కాలానికి ఆ పురాణాలు ఉప పురాణాలుగా పరిగణించబడి , తరువాత పురాణాలుగా పరిగణింప బడ్డాయి . సూత సంహిత (1 - 13-18) లోను , స్కాంద పురాణం ( 1,3,13-16 ) లోను ఉపపురాణాల పేర్లు చెప్పబడ్డాయి.

పురాణాల లక్షణాలు :-

మత్స్య పురాణంలో ( 53,64-68) పురాణ లక్షణాలు ఈ విధంగ చెప్పబడింది .

సర్గశ్చ ప్రతి సర్గశ్చ వంశో మన్వంతరాణిచ వంశ్యాను చరితంచైవ పురాణం పంచ లక్షణమ్ .

సృష్టి, ప్రతి సృష్టి , వంశాల చరిత్ర ,మనువుల చరిత్ర , వంశముల అనుసరించిన చరిత్ర వర్ణించడమే అను ఐదు లక్షణాలు పురాణాల ప్రధాన లక్షణం . ఈ సిద్ధాంతాన్నే లాక్షణికులు చెప్పారు .ఇవి కాక పురాణాలలో బ్రహ్మ, విష్ణు , రుద్ర, సూర్యుల మాహాత్మ్యాన్నిపురాణాలు వర్ణించాయి . ధర్మార్ధ, మోక్షాలు కూడా పురాణాలలో వర్ణించ బడింది .సాత్విక, రాజస, తామస అని పురాణాలు మూడు రకాలు . సాత్విక పురాణాలలో భగవంతుని మహిమలు అధికంగా వర్ణించబడతాయి.

(ఇంకా ఉంది)

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు

ముడుంబై వేంకటాచార్యులు



శ్రీ నివాసుడు కన్నీరు కారుస్తూ నాకుమంగళ హారతి ఇచ్చి తలపై నూనె ఉంచి ఆశీర్వాదించే అక్క చెల్లెళ్ళు అన్నదమ్ములు వంటి బంధువులు ఎవరున్నారంటూ దుఃఖిస్తుంటే బ్రహ్మ గారు రెండు చేతులు జోడించి నమస్కరిస్తూ మీ రు ఆవిధంగా బాధపడటం సారి కాదు.మీరు ఆదేశిస్తే .... ఏపని చేయడానికైనా సిద్ధం గా ఉన్నాము అంటూ తల్లి లక్ష్మీదేవి వైపు చూసి నమస్కరించగా ఆమె శ్రీ నివాసుని కి నూనె వ్రాసి తలంటి నీళ్ళు పోయడానికి తన అంగీకారం తెలియ జేసింది.శ్రీ నివాసుడు ఆనందంతో కశ్యప, అత్రి, భరద్వాజ,వశిష్ఠాది మహామునులకు నమస్కరించి వారి అనుమతి,తదుపరి సకల దేవతల అనుమతి తీసుకుని మంగళ స్నానమునకు సిద్ధమైనారు. శ్రీ నివాసుని పట్ల భక్తి శ్రద్ధలతో అనేకమంది ఇతర దేవతా స్త్రీ లు కూడా స్వామికి మంగళస్నానం చేయించ డానికి ముందుకు రావడం జరిగింది . స్వామికి పరిమళ ద్రవ్యాలు కలిపిన నూనె స్వామి తలకు, శరీరానికి వ్రాయడం, సున్నిపిండి తో ఒంటికి నలుగు పెట్టడం జరిగింది.తదుపరి ఈభూమి పైగల సకల పుణ్యనదీ జలములు భక్తులు తీసుకొని రాగా వాటి తో శ్రీ నివాసుని వివాహానికి వచ్చి న ముత్తైదువులు అంతా కలిసి బంగారు కలశములను చేత ధరించి మంచి ముత్యాల పరిమళ ద్రవ్యములు కలిసిన నీటి తో అభి షేకము చేయుట జరిగినది.తదుపరి లక్ష్మీదేవి సహకారంతో స్వామి తన శరీరం శుభ్రంగా తుడుచుకుని, సాంబ్రాణి పొగతో శ్రీ నివాసుని తల ఆరబెడుతూ, జుట్టు చిక్కు ముడులు లేకుండా చేసి జుట్టు ముడి వేయడం జరిగింది. బంగారు జరీగల వస్త్రములు, సకల దివ్య భరణములు పాదరక్షలు ధరించారు.పరిచారికలు చామరములువీస్తున్నారుమంగళవాయిద్యములు,జయజయ ధ్వనులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సింహాసనం పై స్వామి ని కూర్చో బెట్టడం జరిగింది.

కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరుడు..24వ భాగం

బ్రహ్మమొదలైన ఇంద్రది దేవతలంతా ఆనందంగా స్వామి ని వీక్షిస్తున్నారు .వశిష్ఠాది మహామునులు తమ సిబ్బందితో కశ్యపుడు,సనకస నందాదులు, భృగుమహర్షి వంటి మార్షులు, మునీంద్రుల సమక్షంలో విష్వక్సేన పూజ, పుణ్యా హవాచనమ పూర్తి చేయడం జరిగింది.అక్కడ తుంబు రాది గాయకులు,రంభ,మేనక ఇత్యాది నాట్య కత్తియలు, పితృదేవతలు అందరూ శ్రీ నివాసుని కల్యాణము దర్శించాలని వచ్చి ఎదురు చూస్తూ ఉన్నారు శ్రీ నివాసుడు స్వామి పుష్కరిణీ తీరమునకు దక్షిణ దిక్కున ఉన్న అందాల రత్నపీఠము పై లక్ష్మీదేవి శ్రీ నివాసునికి బంగారు జారీ గల వస్త్రాలు,ఆభరణాలు ధరింప జేసి అందంగా స్వామిని అలంకరింప జేయగా వారు వచ్చి రత్నపీఠంపై ఆసీనులై యున్నారు.

(ఇంకావుంది)

# శ్రీ ఆంజనేయం



డా॥కె.రామానందం

## ధారావాహిక

### శ్రీ మద్ది ఆంజనేయస్వామి

పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డి మండలం, గురువాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయస్వామివారు వేంచేసియున్నారు. ఈ ఆలయం విశేషమేమిటంటే శిఖరం లేని గర్భాలయంలో స్వామివారు తన భక్తుల అభీష్టాలను తీర్చుచున్న కరుణామయుడు. ప్రతిరోజు అశేష సంఖ్యలో భక్తులు శ్రీరామభక్త హనుమాన్‌ను దర్శించుకుంటారు. తమ కోరికలు నివేదించుకొని భక్తితో కొలుస్తారు. ఈ మధ్యకాలంలో ఆలయాన్ని పునరుద్ధరణ జేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.

ఇచ్చట ప్రచారంలో ఉన్న కథనాలు ప్రకారం ఆలయ ప్రాంగణములోని మర్రి చెట్టుకు ఆంజనేయస్వామికి అత్యంత సన్నిహిత సంబంధం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ ఆలయ ఉనికి గర్గ సంహిత, పద్మ పురాణం, శ్రీ రామాయణంలో వర్ణింపబడినట్లు తెలుస్తుంది.

త్రేతాయుగంలో మద్వాసురుడనే రాక్షసుడు లంకాదీశుడైన రావణుని సైన్యంలో పనిచేస్తూ రాక్షసగుణాలతో పాటు, ఆధ్యాత్మిక చింతనతో జీవించేవాడు. రామ రావణ యుద్ధంలో శ్రీ ఆంజనేయస్వామివారి వీరత్వాన్ని చూసి, ఆయన శ్రీరామచంద్రునిపై ఉన్న అపారమైన భక్తిని చూసి, మనసు మార్చుకుని, అస్త్ర సన్యాసం చేసి "హనుమ `హనుమా" అనే నామ జపం జేస్తూ తనువు చాలించాడట. అనంతరం మధ్వకునిగా ద్వాపరయుగంలో ఒక సదాచార కుటుంబంలో జన్మించాడు. భక్తి వినయములతో భగవంతుని సేవిస్తూ, కాలం గడిపేవాడు. మహాభారత యుద్ధం ప్రారంభమైంది.

మధ్వకుడు కౌరవుల తరపున ఉండి యుద్ధంలో తనకిచ్చిన పాత్ర సవ్యంగా నిర్వహిస్తూ వచ్చేవాడు. యుద్ధ సమయాన ఒక రోజున అర్జునుని రథంపై ఉన్న జెండాపై ఉన్న శ్రీ ఆంజనేయస్వామివారిని చూసి పూర్వజన్మస్మృతి కలిగి ఆ స్మృతులతో ఆంజనేయునికి ప్రణమిల్లి ప్రాణాలు వదిలాడు.

అనంతరం ఈయన కలియుగంలో మధ్వకునిగా జన్మించి ఎర్రకాలువ ఒడ్డున ఆశ్రమం నిర్మించుకుని, భక్తిశ్రద్ధలతో నిత్యం ఆంజనేయుని తన దైవముగా చేసుకొని ఆయన కృపా కటాక్షములకై తపస్సు చేశాడు. దినచర్యగా ప్రతిదినము ఆశ్రమ తీరమందున్న నదిలో స్నానము చేసి పిమ్మట పూజలలో పాల్గొనేవాడు. ఒకనాడు ఆయన స్నానమాచరించి ఒడ్డుకు చేరుతుండగా అడుగులు తడబడి పడబోయాడు. అయితే ఆయనను ఒక అదృశ్య శక్తి క్రింద పడకుండా రక్షించినట్లు భావించాడు. ఆశ్చర్యం `మధ్వకుని ఒక కోతి చేయి పట్టుకొని ఒడ్డుకు తీసుకువచ్చి, సపర్యలు గావించి, ఒక పండును తినమని ఇచ్చిందంట. అలాగే తిని సేద తీరాడు. అలా ఆ వానరం ఆ భక్తునికి రోజూ సపర్యలు చేసి తన అండదండలు అందజేస్తూ వచ్చింది. అలా వానరం చేత సేవలు చేయించుకున్న మద్వకునికి ఆ వానరం శ్రీ ఆంజనేయస్వామియేనని నిర్ణయానికి వచ్చి ఆ వానరము వైపు తదేక దృష్టితో చూసి "స్వామీ! ఇంతకాలం మీతో సపర్యాలు చేయించుకున్నానా! ఎంత దౌర్భాగ్యుడను? సాక్షాత్ స్వామి వారిచే సపర్యలు చేయించుకున్న పాపాత్ముడను. నేను బ్రతికి ప్రయోజనం లేదు" అని వాపోయాడు. అంత ఆ వానరుడు తన నిజరూపంతో ప్రత్యక్షమై "మధ్వకా! ఇందులో నీ తప్పు ఏమియు లేదు. నీ భక్తికి మెచ్చి నీకు సపర్యలు చేయాలనిపించింది.

కాబట్టి ఏదైనా వరం కోరుకో" అని చెప్పగా మధ్వకుడు స్వామి తన వద్దనే సదా ఉండేలాగా కోరుకున్నాడు.
స్వామివారు అతని మనవిని మన్నించి, మధ్వకుని ఒక మద్ది-వృక్షంగా అవతరించమన్నాడు. పిమ్మట స్వామి వెలసి ఒక చేతితో ఫలం, మరొక చేతిలో గధను ధరించి భక్తులకు దర్శనమిస్తుంటానని య ,అప్పటి నుంచి తనను శ్రీ మద్ది ఆంజనేయస్వామిగా పిలవబడతానని పలికాడు. అలా కొన్ని సంవత్సరాలు స్వామి వారి విగ్రహం రూపంలో మోకాలి వరకు మాత్రమే కనిపించేదట. ఆ విగ్రహానికి భక్తులు పూజాభిషేకాలు నిర్వహించుకునేవారు.
1976లో ఆలయ నిర్మాణం గావించి, ఎలాగైనా స్వామి వారి విగ్రహాన్ని ఆలయ గర్భగుడిలోనికి తీసుకువచ్చి ప్రతిష్ట చేయాలని ఆ ప్రాంత గ్రామస్తులందరు నిర్ణయించుకోగా, అచ్చటి భక్తులలో ఒకరికి స్వామి ఆవహించి, నిర్మించే ఆలయానికి ద్వారాన్ని ఏర్పాటు చేసి, చెట్టు శిఖరంగా ఉండేటట్లుగా గర్భాలయ నిర్మాణం చేపట్టమని ఆదేశించారు. అదే విధంగా గర్భాలయంలోని మద్ది చెట్టు తొర్రలో స్వామి వారి ప్రతిష్ట జరిగింది. మనదేశంలో శిఖరంలేని ఆంజనేయ ఆలయ గర్భగుడి ఇదొక్కటేనంటున్నారు ఇచ్చటి భక్తులు.
నేటి ఈ మధ్యకాలంలో భక్తుల తాకిడి అధికంగా పెరిగింది. ఆలయ ఆదాయం పెరిగింది. ఆలయ పాలకవర్గం అనేక సుందరీకరణ పనులు చేపట్టారు. ఆలయంలో అనేక ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ఉంటారు. స్వామివారికి వివిధ అలంకరణలు, విశేష పూజలు నిర్వహించడం ఒక విశేషం. వివాహం కాని వారు భక్తి ప్రపత్తులతో ఆలయంలో 108 ప్రదక్షిణములు చేస్తే వెంటనే వివాహం జరుగుతుందని నమ్మకంతో అనేక మంది వచ్చి మొక్కులు చెల్లించి తమ అభీ ష్టాలు తీర్చుకుంటారు.
ఈ ఆలయంలో భక్తులు అనేక సేవలలో పాల్గొంటారు. భక్తులు కోరికపై స్వామివారికి సువర్చలాదేవితో కళ్యాణం జరుపబడుతుంది. భక్తులు ఈ ఆలయ దర్శనం చేసుకుని, చెట్టు తొర్రలో ప్రతిష్టమైన ఆంజనేయస్వామిని సేవించి తరించుచున్నారు.

ఋషులు కొలిచిన దేవుడు

2. శ్రీ వెల్లాల సంజీవ రాయుడు

సకల సౌభాగ్యాలు ప్రసాదించే దేవుడుగా పేరుపొందిన వాయుపుత్రుడు వెల్లాల గ్రామంలో సంజీవరాయస్వామిగా కొలువై, భక్తులతో పూజలు అందుకుంటున్నాడు. కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి 22 కి.మీ దూరంలో కుముద్వతీ నదీతీరంలో ఉన్న వెల్లాల గ్రామంలో వేంచేసి భక్తులను అనుగ్రహిస్తున్నారు. భూతప్రేత పిశాచాది దుష్టశక్తుల నుండి విముక్తి కలిగించి, భక్తుల అభీష్టాలు నెరవేర్చే స్వామిగా పేరు పొందాడు. తమ ఋగ్మతలు తొలగించుకొనుటకు, మన తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వాసులు భక్తి ప్రపత్తులతో స్వామిని దర్శించుకుని పునీతులయ్యామని భావిస్తారు. సంతానం లేని దంపతుల కూడా స్వామికి పూజలు జరిపి ఆయన కృపకు లోనై, సత్సంతానాన్ని పొందుతారు.
ఆలయ గర్భాలయమందు సంజీవరాయస్వామివారి భారీ విగ్రహం బహు సుందరంగా కానవస్తుంది. స్వామివారికి నిత్యం వెండి తొడుగు అలంకరిస్తారు. ఈ స్వామి వారి విగ్రహం రోజు-రోజుకు పెరుగుతుండేదట స్వామివారి శిరస్సుపై రాగి కలశాన్ని ఉంచగా విగ్రహ పెరుగుదల ఆగిపోయిందట. ఆలయానికి ప్రక్కన మరొక గర్భగుడిలో చిన్నకేశవస్వామివారు శంఖచక్రాలతో దర్శనమిస్తున్నారు.
వెల్లాల గ్రామంలో స్వామివారు శ్రీ సంజీవరాయునిగా వెలయుటకు గల కారణాన్ని ఇచ్చటి ఆలయ అర్చకులు మనకి తెలియపరుస్తారు. రామ రావణ యుద్ధంలో మూర్చ పోయిన లక్ష్మణుని బ్రతికించడానికి, వానరుల వైద్యుని సలహానునుసరించి సంజీవిని కోసం వెళుతూ, సంధ్యాసమయం కావడంతో సూర్య నమస్కారం చేయడానికి ఇక్కడి కుముద్వతీ నదీతీరంలో ఆగి పూజాధికాలు పూర్తి చేసుకున్నాడు. అచ్చటనే ఆశ్రమాలలో

ఉంటున్న ఋషులు హనుమంతుని రాకను గమనించారు. ఆ స్వామిని కలిసి ప్రణమిల్లి, వారందరూ ఆ ప్రాంతంలో ఉండి తమకు సేవించుకునే భాగ్యాన్ని కలిగించవలసిందని వేడుకున్నారు. అందుకు హనుమంతుడు ఒక ముఖ్యకార్యము నెరవేర్చుటకు వెళ్ళాలి గావున వారి అభ్యర్థనను అంగీకరించలేనని చెప్పి తన రూపంతో గల ఒక ప్రతిమను వారికి అందజేసి, సంజీవిని నిమిత్తం ముందుకు వెళ్ళిపోయాడు. అచ్చట ఋష్యులందరూ ఆ ప్రతిమను పూజించడం ప్రారంభించారు.

ఆంజనేయ స్వామి పలికిన పలుకులలో 'వెళ్లాలి' అనే మాట క్రమంగా 'వెల్లా ' గా మారిందంటారు అచ్చటి భక్తులు. సంజీవిని నిమిత్తం వెడుతున్న స్వామి కావున ఆ స్వామిని 'సంజీవరాయ స్వామి' పేరుతో పిలువసాగారు.

అచ్చటి హనుమంతుడు స్నానం చేసిన గుండానికి 'హనుమంత గుండం' గా వ్యవహరిస్తున్నారు. గుండం వద్ద కనిపించే పాదముద్రలు ` స్వామివారి పాదముద్రలుగా నమ్మి భక్తితో పూజలు జరుపుతుంటారు.

ఇక ఆలయ శాసనాలు, చరిత్రను పరిశీలిస్తే హనుమద్ మల్లు సంజీవరాయుని 15వ శతాబ్దంలో ప్రతిష్టించినట్లు, ఈయన స్థానిక యాదవ పాలకుడనియ తెలుస్తుంది. హనుమద్ మల్లు ఒకసారి వేటకు వెళ్లి అడవిలోనే రాత్రి విశ్రమించాడు. ఆయనకు స్వప్నంలో ఆంజనేయ స్వామి కనిపించి కుముద్వతీ నదిలో ఉన్న తన ప్రతిమను బయటకు తీసి, ప్రతిష్టిస్తే గ్రామప్రజలకు బాధలు, నష్టాలు తొలగి సుఖ సంతోషాలు కలుగుతాయని చెప్పాడట.

ఆ మరుసటి రోజు కుముద్వతీ నదిలో వెతికించి ప్రతిమను బయటకు తీసి సంజీవరాయుని ప్రతిష్టించినట్లు ప్రతీతి.

ఆ విగ్రహమే ప్రస్తుతం పూజలందుకుంటున్న విగ్రహం. ఆలయ అభివృద్ధికి విజయనగర చక్రవర్తులు అనేక మాన్యాలు ఇచ్చినట్లు అచ్చట లభించిన శాసనముల ద్వారా తెలియవస్తుంది. లభించిన శాసనములు ప్రకారం విజయనగరాన్ని పాలించిన సంగమ వంశరాజులైన దేవరాయులు, విజయరాయులు స్వామివారికి మణిమాన్యాలు ఇచ్చియున్నారు.

ఆలయానికి సమీపంలో మరో రెండు దేవాలయాలున్నాయి. అవి (1) భీమ లింగేశ్వర స్వామి ఆలయం (2) లక్ష్మీనరసింహస్వామి ఆలయం.

అందులో భీమ లింగేశ్వర స్వామి ఆలయం చాలా పెద్దది. ఈ ఆలయ అర్చామ ర్తిని భీముడు ప్రతిష్టించాడంటారు. ఈ ఆలయంలో గణపతి, పార్వతి అమ్మవార్లకు ఉపాలయాలు ఉన్నాయి. రెండవ దేవాలయం శ్రీ లక్ష్మీ న ర సిం హ స్వా మి వారి ఆలయంలో ఒక విశేషాన్ని గమనించవచ్చును. ఒకే మూలవిరాట్టులో అమ్మవారు, లక్ష్మీ నరసింహస్వామి కనిపిస్తారు. ఈ విధంగా శైవ, వైష్ణవ భేదాలు లేని పుణ్యస్థలిగా, శైవ, వైష్ణవ సంప్రదాయాల సంగమస్థానముగా ఈ క్షేత్రం రూపొందింది.

సంజీవరాయుని ఆలయంలో నిత్య పూజలతో పాటు శ్రావణమాసంలోనూ, హనుమజ్జయంతి రోజున విశేష అర్చనలు, ఆరాధనలు, ఇతర సేవలు భక్తుల సౌకర్యార్థం జరుపుతారు. శ్రీరామనవమి నాడు మరియు హనుమజ్జయంతి నాడు గ్రామోత్సవాలు నిర్వహిస్తారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైశాఖమాసంలో శుద్ధ పాడ్యమి మొదలు పది రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతుంటాయి. హనుమత్ సేవ, గరుడసేవ, రథోత్సవాలని అధిక సంఖ్యలో భక్తులు తిలకిస్తారు.

ఈ క్షేత్రం జేరుటకు ప్రొద్దుటూరు నుంచి, జమ్మలమడుగు పట్టణాల నుంచి బస్సు సౌకర్యాలున్నాయి.

ప్రశాంత వాతావరణంలో పవిత్ర కుముధ్వతీ నదీతీరాన నెలకొన్న ఈ ఆలయాలు చూసిన వారందరకూ సకల శుభాలు కలుగుతాయి.

ప్రతి భక్తుడు తప్పక దర్శించి తరించవలసిన పుణ్యస్థలం.

` జై శ్రీ సంజీవరాయస్వామి

(సశేషం)

# జాన్ మాస్టారు

ఎలెక్ట్రాన్



స్వగ్రామమైన మా పెద్దాపురంలో ఉన్న ఎనిమిది పురపాలకసంఘ ప్రాథమిక పాఠశాలల్లో నాల్గవ నెంబరు స్కూల్లో జాన్ మాస్టారు నాల్గవ తరగతికి లెక్కలు చెప్పేవారు. అంతేకాక రోజు విడిచి రోజు సాయంకాలం డ్రిల్ చేయించేవారు. మా యింటికి రోడ్డుకావల మూడిళ్లు దాటి నాల్గవ యింటి ప్రాంగణంలో ఒక మూలగా కిందా, పైనా ఒక్కో హాలు ఉన్న మేడలో మా ఊరి పురపాలక సంఘపు చిన్న గ్రంథాలయముండేది. తెలుగు ఇంగ్లీషు దిన వార పత్రికలు, భారతి మాస పత్రిక, తెలుగు స్వతంత్ర, Illustrated Weekly of India వచ్చేవి. ఇవన్నీ కింద హాల్లో ఉంచేవారు. పై హాల్లో ఓ అరడజను అద్దాల బీరువాల్లో పుస్తకాలుండేవి. అక్షరాలు రాగానే కవులు, రచయితలు, విజృంభించని కాలం కాబట్టి, వచ్చే ఆ కాసిన్ని కొత్తపుస్తకాలనూ కొనే తాహతు పురపాలక సంఘంవారికి లేదు కాబట్టి, దాతలిచ్చిన ఆరుబీరువాలూ అరకొరగా నిండిఉండేవి. ఆ పుస్తకాలూ అధిక భాగం దాతలిచ్చినవే. జాన్ మాస్టారికి ఈ గ్రంథాలయం నిర్వహణ కూడా అప్పజెప్పి ఓ పది రూపాయలు అదనపు జీతం ఇచ్చేవారు. అసలు నెలజీతం 45 రూపాయలు. ప్రాథమిక పాఠశాలలో ఒకటినుంచి అయిదో తరగతి వరకూ ఉండేవి.

ముప్పనవారు మా ఊరి ధనికులలో ఒకరు. పారిశ్రామిక వేత్తలు. వారికి ఒక సిల్కు మిల్లు, సినిమాహాలూ ఉండేవి. వారు ఒక మాధ్యమిక పాఠశాలని నిర్వహించే వారు. మాధ్యమిక పాఠశాలలో ఫస్ట్ ఫారం, సెకండ్ ఫారం, థర్డ్ ఫారం-అంటే ఆరు, ఏడు, ఎనిమిది తరగతులు ఉండేవి.




పురాణ, జానపద, సాంఘిక నవలలు, స్వల్ప సంఖ్యలో ఆనాటి రచయితల కథా సంపుటిలు, సంకలనాలు, బెంగాలీ పుస్తకాలకి తెలుగు అనువాదాలు ఉండేవి. వాటిలో ఎన్నో అపరాధ పరిశోధక నవలలు. మా యింటికి ఎడమవైపున కొంచెం దూరంలో కామరాజు అనే నా క్లాస్ మేట్ ఉండేవాడు. మా జాన్ మాస్టారు ఆ గ్రంథాలయాన్ని సాయంసమయాల్లో నడిపే వారు. తనకేమైనా పనులున్నప్పుడూ, ఇతరత్రాకూడా ఒక్కోసారి తాళాలు మాచేతికిచ్చి తెరవడమో, మూయడమో చేయించేవారు. మేము హైస్కూల్ లో ప్రవేశించిన తర్వాత కూడా లైబ్రరీ నిత్య దర్శనం చేసేవాళ్ళం.

హైస్కూలు మిషనరీస్ నడిపేవారు. అక్కడ ఫస్ట్ ఫారం నుంచి ఎలెవెన్త్ ఫారం వరకూ ఉండేవి. ఫోర్త్ ఫారం తొమ్మిదవ తరగతి, ఫిఫ్త్ ఫారం పదవ తరగతి, ఎలెవెన్త్ ఫారం పదకొండవ తరగతి. అనగా SSLC (Secondary School Leaving Certificate ) లేదా స్కూల్ ఫైనల్ అనేవారు. ఆ తర్వాత నేరుగా రాజమండ్రి లేదా కాకినాడ కాలేజీల్లో ఇంటర్మీడియట్ లో చేరడానికి ప్రయత్నా-




లు. అంటే మా పెద్దా పురంలో కాలేజీ లేనట్టేగా? అప్పట్లో తాలూకా ముఖ్యపట్టణమైన మా పెద్దాపురం. రాజమండ్రి ఒకేసారి మున్సిపాలిటీలగా మారాయట! అయినా కాలేజీ రాలేదు. ఉన్న ఒక్క ఉన్నతపాఠశాలలో చుట్టుపక్కల గ్రామాల మాధ్యమిక పాఠశాలల విద్యార్థులు వచ్చి చేరేవారు, అందుచేత మిషనరీస్ స్కూల్లో ఒక్కో తరగతికి చాలా సెక్షన్స్ ఉండేవి. ఇప్పుడు నాలుగు కాలేజీలు, ఊరి పొలిమేరల్లో మూడు ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయనీ, పొరుగు రాష్ట్రాలనుంచి కూడా విద్యార్థులు వస్తున్నారంటే నమ్మరు! అవకాశం వచ్చింది కదా అని మాఊరి గురించి నాలుగు ముక్కలు చెప్పినందుకు ఊరి డబ్బా కొడుతున్నాను కానీ సొంత డబ్బా కాదని మనవి.

మేము ఏడో తరగతిలో ఉన్నప్పుడు ఒక ఆదివారం జాన్ మాష్టారు మమ్మల్ని పిలిచి తనకి సామర్లకోటలో పనుందనీ, ఓ రెండు మూడు గంటల్లో తిరిగివచ్చేస్తానని, పుస్తకాలు తీసుకొనే వాళ్ళ, తిరిగిచ్చిన వాళ్ళ వివరాలు రిజిస్టర్ లో వ్రాయమనీ ఆదేశాలిచ్చి, తాళాలిచ్చి సైకిలు మీద వెళ్లిపోయారు. అప్పటికే చాలా పుస్తకాలు చదివి ఉండడం మూలాన, ఓ మూలగా ఉన్న ఆరవ నెంబరు బీరువా తెరిచాం. అందులో కొవ్వలి నరసింహారావు, జంపన చంద్రశేఖర రావు, చలం పుస్తకాలు చాలా ఉన్నాయి. ఆ రచయితల పేర్లు, వారు వ్రాసే పుస్తకాల తీరూ అప్పుడప్పుడు లైబ్రరి సభ్యులు మాట్లాడుకొంటోన్నప్పుడు విన్నాం. వాటి టైటిల్స్ చూస్తున్న సమయంలో జాన్ మాస్టారు తన డ్రాయర్ సొరుగులో ఏదో మరిచిపోయిన కరణంగా తిరిగి వచ్చి మమ్మల్ని చూసి, దగ్గరగా వచ్చి, ఇద్దరివీ చెవులు మెలిపెట్టి, "భడల్లారా! ఈ పుస్తకాలు చదివే వయసు కాదురా మీది!" అంటూ ఆ బీరువాను మూసి, తాళాన్ని గుత్తిలోంచి బయటకు తీసి జేబులో వేసుకొని వెళ్లిపోయారు. ఆ సంఘటన వలన కాదుకాని నేను పదవీ లోంచి రిటైర్ అయిన తర్వాతనే మొదటిసారిగా చలం వ్రాసిన మైదానం పుస్తకం ఒక మిత్రుడి ఇంట్లో చూడ్డం జరిగింది. 'తీసుకెళ్ళి చదువు, తర్వాత ఎప్పుడైనా తిరిగిద్దువుగాని', అన్నాడు. పట్టుకువెళ్ళి ఓ ఇరవై పేజీలు చదివి పుస్తకాన్ని పక్కన పెట్టేశాను. జాన్ మాస్టారు చలం సాహిత్యం చిన్నప్పుడు చదవాల్సింది కాదని చెప్పిన మాట, పెద్దయిన తర్వాత కూడా వర్తిస్తుందని అనిపించింది. అందుకనే అరవదేశంలోని అరుణాచలంలో ఉన్న రమణ మహర్షి ఆశ్రమంలో ఆధ్యాత్మిక దృష్టితో చలం చేరిపోయిన సంగతి తెలిసిన తర్వాత-నా అభిప్రాయం తప్పు కాదనే అనిపిస్తోంది.






## జ్వెరేవ్

# యు ఎస్ ఓపెన్ ఛాంపియన్స్

## రైబాకినా



RNI No. TELTEL/2011/39497 OCTOBER 2026 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st October Date of Posting:8th October

# బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు



Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Printography, 5-4-114,Ranigunj, Secunderabad-500001